స్థాపితము 1926 రిజిష్టర్ నెం. ఎ-92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 138 * హైదరాబాద్ 26-5-1963 ఆదివారము * 6 పేజీలు 7 నయాపైసలు

మరో భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ

మాస్కో, మే 25

సోవియట్ నిపుణులు భారతదేశానికి ఒకభారీ విద్యుత్పరికరాల కర్మాగారాన్ని రూపొందించారనీ, ఇదిజనరేటర్లతోసహా హైడ్రాలిక్ టర్బైన్‌లు ఉత్పత్తి చేయగలదని టాస్ వార్తా సంస్థ నేడిక్కడ పేర్కొన్నది.

ఈ కర్మాగారం ఉత్తర ప్రదేశ్‌లోని హరిద్వార్ సమీపాన నెలకొల్పబడుతుందట.

102330

కనపడుటలేదు

ఈ ఫొటోలోగల శంకర్ అను 4 సంవత్సరాల బాలుడు నస్యపురంగుగల బుషర్‌కోటు, చామనఛాయ ఏప్రిల్ 22వ తేదినుండి కనబడుటలేదు. ఎవరికైన దొరికి ఉన్నచో ఇంటి నెంబరు 41, 42 నజర్‌లాల్ వీధి, గాంధీఆస్పత్రి ఎదుట నింద్రాబాద్ చిరునామాకు వచ్చి అప్పగించినచో రు. 100 లు బహుమతి ఇవ్వబడును.

ఆర్. బాలయ్య

మళ్లీ ఎన్నికలు జరిపించాలనడం అర్థంలేనిమాండు

పదికోట్ల టన్నుల ఆహారధాన్యాల నిల్వ

మూడవ ప్రణాళికాంతానికి ఉత్పత్తి కాబడగలదని శ్రీమన్నారాయణ ఆశాభావం

మద్రాసు, మే 25

మూడవ ప్రణాళికాంతానికి బియ్యం గోధుమలు ఇతర కాయధాన్యాలు మొత్తం కలిపి 10 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి లక్ష్యం సాధించబడగలదన్న ఆశాభావాన్ని నేడు ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ మన్నారాయణ ఇక్కడ వెల్లడించారు.

శ్రీమన్నారాయణ నేడు ఢిల్లీనుండి ఇక్కడికిరాగా విమానాశ్రయములో విలేఖరులుకలిసినప్పుడు వారితోముచ్చటిస్తూ గోధుమదిగుమతికయి కొత్తగా పి.ఎల్. 480 ఒప్పందంకుదుర్చుకోవాలని భారత ప్రభుత్వం తలపెట్టడము లేదుగాని ఆహారధాన్యాల ధరలస్థిరీకరణ కృషిగా 20 లక్షల టన్నుల బియ్యం నిల్వలో ఉంచడానికి ఒకరకమైన పి. ఎల్. 480 ఒప్పందం అభిలషణీయంగా భావించబడుతున్నదన్నారు.

కేంద్ర వ్యవసాయ పరిశీలక బృందం నాయకుడుగా శ్రీమన్నారాయణ కేరళలో పర్యటించారు. జూన్ 10 తో ఆయన పర్యటన పూర్తిఅవుతుంది.

వివిధ వ్యవసాయ పరిశీలకబృందాల సమష్టి నివేదిక ఒకటి ప్లానింగ్ కమిషన్ పరిశీలనకై జూన్ ఆఖరుకు అందజేయబడుతుంది. సంగహ నివేదిక జులై ఆఖరుకో ఆగస్టులోనో జాతీయాభివృద్ధి మండలికి కూడా అందజేయబడుతుందట.

చైనా నిర్బంధించిన భారత సైనికుల అప్పగింత పూర్తి

న్యూఢిల్లీ, మే 25

సరిహద్దు సమరంలో నిర్బంధించిన భారత సైనికులను భారతరెడ్‌క్రాస్‌కు అప్పగించడము నేటితోముగిసింది. నేడు 382 మంది అప్పగించబడ్డారు.

నేపాలోని కాఠ్మాండు డివిజన్‌లో బుమ్‌శాదర్ భారత రెడ్‌క్రాస్‌సంస్థకు తుదిజట్టు భారత సైనికులు 382మంది అప్పగించబడ్డారు. దీనితో మొత్తం 3211మంది భారతసైనికులనూ చైనా అప్పగించినట్లే, వీరిలో 55గురు అధికారులు,66గురు జూనియర్‌కమిషన్ ఆఫీసర్లుకూడా ఉన్నారు.

మొత్తం భారతసైనికుల్ని చైనా 12 జట్లుగా అప్పగించింది.

ఇరాక్‌లో కుట్ర విఫలం

బగ్దాద్, మే 25

ఇరాక్‌లో ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఒకపన్నుగడ జరిగిందనీ సైనికుల్ని రెచ్చగొట్టనుద్దేశించిన ఈ పన్నాగం విఫలమైందనీ నేడు బగ్దాద్ రేడియో ప్రకటించింది.

ఈ కుట్ర చేసినవారు సామ్రాజ్యవాద వర్గాల ఏజంట్లనీ వారిని అధికారులు అరెస్టు చేశారనీ వారిని బహిరంగంగా విచారిస్తారనీ కూడా బగ్దాద్ రేడియో తెలిపింది.

ఇరాక్ సైనిక యూనిట్లు, వృత్తి వ్యవస్థలు అన్నీ ఇరాక్ ప్రభుత్వముపట్ల విశ్వాసపాత్రతను ప్రభుత్వానికి మద్దతును ప్రకటిస్తూ సందేశాలు పంపాయట.

విద్రోహులచే 8 మంది నాగుల హత్య

ఇంఫాల్, మే 25

తామెంగ్‌లాంగ్ సబ్‌డివిజన్‌లోని రామింఖుల్లెన్, మండుఅను ప్రదేశాల మధ్య ఎవరో 8 మంది నాగులనుచంపివేసినట్లు నేడు సమాచారమందింది. చనిపోయిన వారిలో ఒకగ్రామ హెడ్ కరణు కూడా ఉన్నాడు.

ఈ హత్యోదంతం గత ఆదివారము నాడు జరిగిందట. ఈ హత్యలు చేసినవారు నాగవిద్రోహుల ముఠా వారని అనుమానించబడుతున్నది. సాయుధ దళాలతోపాటు అధికారులు వెళ్ళి దర్యాప్తు చేస్తున్నారు.

కృశ్చేవ్ క్యూబా పర్యటన

మాస్కో, మే 25

క్యూబా ప్రధాని ఫిడల్ కాస్ట్రో ఆహ్వానాన్ని అంగీకరించి రష్యా ప్రధాని కృశ్చేవ్ క్యూబా పర్యటనకు వెళ్లగలడని టాస్ ప్రకటించింది.

ఫిడల్ కాస్ట్రో ఏప్రిల్ 27 న పారంభించిన రష్యా పర్యటన నిన్నటితో పూర్తయిందిగాని అనధికారికంగా ఆతడు రష్యాలోనే ఉంటున్నాడు.

కాంగ్రెసుకొన్నిచోట్ల ఓడినంత మాత్రాన బలహీన పడలేదని శ్రీలాల్‌బహద్దర్

బొంబాయి, మే 25

అమ్రోహా, ఫరూకాబాదులలో కాంగ్రెసు ఓడినందువల్లగాని ఒకవేళ రేపు రాజకోట ఎన్నికలో కూడా ఓడినప్పటికీగాని దేశంలో కాంగ్రెసుమీద విశ్వాసంపోయినట్లు కాదనీ అంత మాత్రాన మళ్ళీ జనరల్ ఎన్నికలు జరిపించాలన్న డిమాండు సరైనది కాదనీ హోం మంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి నేడిక్కడ అన్నారు.

శ్రీ లాల్‌బహద్దర్‌శాస్త్రి రాజకోటనుండి వచ్చారు. కలకత్తాకు విమానాశ్రయంలో విలేఖరులాయనను కలిసి కాంగ్రెస్ ఓటమిపై ప్రశ్నించారు. గత జనరల్ ఎన్నికలపటినుండి దేశంలో 30 ఉప ఎన్నికలు జరిగాయి, అందులో 23 ఉపఎన్నికల్లో కాంగ్రెసు పోటీచేసి 20 చోట్ల గెలిచిందని శ్రీ శాస్త్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ కూడా నేడు పాంజిలో జరిగిన విలేఖరుల గోష్ఠిలో అమ్రోహా, ఫరూకాబాద్ ఎన్నికల ఫలితాలపై ప్రశ్నలకు జవాబిస్తూ తానేమీ వ్యాఖ్యానించాల్సిది లేదన్నారు. గత మాసంలో ఎన్నికల ఫలితాలన్నీ కాంగ్రెసు సంస్థ దృష్ట్యా మంచిగానే ఉన్నాయన్నారు. ప్రస్తుత ఓటములకు రాజకీయ కారణాలు ఇతర కారణాలుఉంటే అవి విచారణలోగాని తేలవన్నారు.

ఆర్జెంటీనాలో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం

విదేశీ కమ్యూనిస్టుల బహిష్కరణ

బ్యూనోస్‌ఐర్స్, మే 25

జులై 7 నజరిగే జనరల్ ఎన్నికల్లో కమ్యూనిస్టులు పాల్గొనడానికి వీలులేకుండా ఆర్జెంటీనా ప్రభుత్వము నేడు కమ్యూనిస్టుపార్టీని దాని అనుబంధ సంస్థల్ని నిషేధించింది.

కమ్యూనిస్టుపార్టీ సభ్యులు- నేటి డిక్రీప్రకారం- ప్రభుత్వోద్యోగాల్లో ఉండరాదు, విద్యాలయాలలో పనిచేయరాదు, వారికి ఓటుచేసే హక్కులేదు, పదవులకు ఎన్నికయ్యే హక్కులేదు.

దౌత్య వర్గాలవారుతప్ప మిగిలిన విదేశీ కమ్యూనిస్టులంతా ఆర్జెంటీనా నుండి బహిష్కరించబడ్డారు. కమ్యూనిస్టు ప్రచారం జరిపేవారికి 6 సంవత్సరాలజైలుశిక్ష విధించబడుతుంది.

రాణిగంజ్-కూకట్‌పల్లి మధ్య 2 అదనపు బస్సులు

ఈ నెల 27 నుంచి ప్రారంభం

హైదరాబాదు, మే 25

రాణిగంజ్‌నుంచి బేగంపేట విమానాశ్రయంవరకు నడిచే ఆర్. టి. సి. బస్సులలో రెండింటిని ఉదయము సాయంత్రం కూకట్‌పల్లిలోని సింథెటిక్ డ్రగ్స్‌ఫ్యాక్టరీవరకు ఈ నెల 27 నుంచి నడుపుటకు రోడ్డురవాణాసంస్థ నిశ్చయించింది. రాణిగంజ్‌నుంచి ఈ బస్సులు ఉదయం 6-06 లకు 8-29 లకు సాయంత్రం 4-20 లకు 6-13 లకు సింథెటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీవద్దకు బయలుదేరుతాయి.

డ్రగ్స్ ఫ్యాక్టరీవద్దనుంచి ఉదయం 6-42 లకు, 9 గంటలకు సాయంత్రం 4-54 లకు, 6-42 లకు రాణిగంజ్‌కు బయలుదేరుతాయి.

రాణిగంజ్-కూకట్‌పల్లిలోని సింథెటిక్ డ్రగ్స్‌ఫ్యాక్టరీమధ్య యిదివరకే ఉదయం, సాయంత్రం ఒక ఆర్.టి.సి. బస్సు నడుస్తున్నది.

అధిష్ఠాన వర్గానికి ప్రదేశ్ అధ్యక్షుని లేఖ

బైటపెట్టాల్సిందిగా కార్యవర్గ సమావేశంలో శ్రీవి.బి. రాజు కోరగా నిరాకరిస్తూ రూలింగ్

హైదరాబాద్, మే 25

సంస్థాగత ఎన్నికల వ్యవహారాలను గురించి ఎ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య ప్రధాని శ్రీ నెహ్రూకు ఇతర అధిష్ఠానవర్గ సభ్యులకు వ్రాసిన రహస్య లేఖను గురించి నేడు గాంధీ భవన్‌లో జరిగిన పి. సి. సి. కార్యవర్గ సమావేశంలో మాజీ పి. సి. సి. కార్యదర్శి శ్రీ వి. బి. రాజు ప్రశ్నించారు. ఆ లేఖాంశాలను బైటపెట్టాలని ఆయన కోరారుగాని అధ్యక్షుడు శ్రీ బ్రహ్మయ్య నిరాకరిస్తూ రూలింగ్ ఇచ్చారు.

పి. సి. సి. అధ్యక్షుడు వ్రాసినలేఖ పట్ల కార్యవర్గ సభ్యులు కొందరు నిరసన తెలిపినట్లు కూడా తెలుస్తున్నది. కార్యవర్గ సమావేశానంతరం విలేఖరులు శ్రీ బ్రహ్మయ్యను కలువగా అజెండా అంశాలు తప్ప వేరే అంశాలేమీ దర్శకురాలేదన్నారు. పైకమాండుకు వ్రాసిన లేఖను గూర్చి ప్రశ్నించగా తాను లేఖ వ్రాశానని అదిచాలా సుబ్రష్టమైనదనీ సంస్థాగత వ్యవహారాలు తెలియబరిచానని ఆ లేఖాంశాలను తాను బైటికి పొక్కనిచ్చానడం సరికాదనీ అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తన లేఖలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యపై ఆరోపణలు చేసినట్లు కొన్నిపత్రికలు పేర్కొన్నాయి. కాంగ్రెసు అధ్యక్షుడు [illegible] శ్రీ ఆఫీసర్ శ్రీ జాఫర్ అహమ్మద్ తానికై జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల జాబితాను సంజీవయ్యవర్గం సిద్ధంచేసిపెట్టిందనీ కాంగ్రెసు అధ్యక్షుడు నియమించిన పి. ఆర్. ఓ. పట్ల పి. సి. సి. కి విశ్వాసం లేదనీ ఆతడు పాక్షికంగా ప్రవర్తిస్తున్నాడనీ జిల్లా రిటర్నింగ్ అధికారుల ఎన్నికకు మునుపు అనుసరించ వలసినదంతా వచ్చిన విధానాన్ని ఆతడు సాగనివ్వడం లేదనీ శ్రీ బ్రహ్మయ్య వ్రాసినలేఖలో ఆరోపించబడినదట.

నేటి కార్యవర్గ సమావేశానికి శ్రీ జాఫర్ కూడా హాజరయ్యారు. విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ జాఫర్ శ్రీ బ్రహ్మయ్య లేఖ విషయం తాను ఢిల్లీలో విన్నానేగాని తాను మాత్రము ఉభయపక్షాలా నిష్పాక్షికంగానే వ్యవహరిస్తున్నాననీ అన్నారు.

నేటి కార్యవర్గ సమావేశములో కార్యవర్గానికి శ్రీ కోట పున్నయ్య నామినేషన్, కార్యదర్శిగా ఆతని నియామకం విషయాలుకూడా ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు సంస్థాగత ఎన్నికలకై జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లపటు జూన్ 15లోగా పూర్తికావాలనీ మండల సంఘాల నుండి ఎ.ఐ.సి.సి.దాకా ఎన్నికలు ఆగస్టు ఆఖరుకు పూర్తయిసెప్టెంబరులో కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక జరుగాల్సిఉందనీ శ్రీ జాఫర్ నేడువిలేఖరులకు వివరించారు. డి.ఆర్.ఓల ఏర్పాటుకై శ్రీ జాఫర్ యిప్పటికి మెదక్, హైదరాబాద్, మహబూబ్‌నగర్, కర్నూలు, కడప,అనంతపూర్, చిత్తూరు, నెల్లూరు, కృష్ణా, కూర్పుగోదావరి, విశాఖ జిల్లాలు వెళ్లారు. కొన్నిచోట్ల మెజార్టీ వర్గం మైనార్టీ వర్గాన్ని సమావేశాలకు రానివ్వడము లేదని తనకు తెలిసిందన్నారు. రేపాయనహైదరాబాదు వెళ్లాల్సి ఉందిగాని ప్రదేశ్ కాంగ్రెసు ఆదేశంపై పర్యటన రద్దుపరచబడిందని చెప్పారు. అయితే నిజామాబాదు, ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం జిల్లాలు పర్యటించి తిరిగివస్తూనల్గొండ వెళ్తానన్నారు.

సంస్థాగతఎన్నికల కార్యక్రమాన్ని రూపొందించేబాధ్యత శ్రీబ్రహ్మయ్యకు శ్రీ జాఫర్‌కు ఇస్తూ నేడు పి.సి.సి. కార్యవర్గం నిర్ణయించింది. ఇరువురూ తమ కార్యక్రమ నివేదికను రేపు పి.సి.సి. కార్యవర్గానికి నివేదిస్తారు.

శ్రీ ఎ. రామమూర్తి

హైదరాబాదు, మే 25

హైదరాబాదు కెమికల్ ఫెర్టిలైజర్స్ మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ ఎ. రామమూర్తిని నియమించినట్లురాష్ట్ర ప్రభుత్వ గెజిటులో ప్రకటించబడినది

లండనులో అరటిపండ్ల బంగారం చోరీ

లండన్, మే 25

[illegible] సంస్థ దుకాణంలోపడి ముగ్గురు రహస్యచోరులు 2000 పౌండ్లకంటె విలువగల అరటిపండ్ల బంగారాన్ని దొంగిలించుకు పోయారు.

వచ్చిన దొంగలు బళ్ళంతా కప్పబడే రుస్తులుధరించారు. వారిముఖాలు కూడా ఆచ్ఛాదిపబడి ఉన్నాయట. వారు దుకాణంలో ప్రవేశించిమాట్లాడకుండా చకచకా 40 బంగారు కడీలను చేజిక్కించుకొని శకటంలో పారిపోయారు. ఆకడ్డీలు ఒక్కొక్కటి 28 పౌండ్‌ల బరువున్నాయట. దుకాణానికి కాపలా కాస్తున్న ఒకేఒక కాపలాదారు 55 వయస్సు) మీదపడి ఆతనిని గాయపరిచి యీదొంగతనాన్ని వారు నిరాటంకంగా జరుపుకున్నారని తెలుస్తున్నది.

ఈబంగారం దుకాణం బీ స్లేఅడ్ కంపెనీ అను బంగారం వ్యాపారులది.

పారిశ్రామిక వివాదం

హైదరాబాద్, మే 25

కాకినాడలోని మెసర్స్ రామదాస్ మోటార్ ట్రాన్స్‌పోర్టు ప్రైవేటు లిమిటెడ్ పనివారలకూ, యజమానులకూ మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కారం నిమిత్తం గుంటూరులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదించారు. ఈ వివాదంలో తూర్పుగోదావరి జిల్లా మోటారు రవాణా పనివారల సంఘం (కాకినాడ) పని వారలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

భారత-చైనా ప్రజల మధ్య స్నేహాన్ని నెలకొల్పడమే మైత్రీయాత్రలక్ష్యం: శంకరరావుదేవ్

పాట్నా, మే 25

భారత - చైనా ప్రజల మధ్య స్నేహాన్ని నెలకొల్పి, ఉభయ దేశాల మధ్యగల వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి కృషి చేయడమే మైత్రీయాత్ర ప్రధానోద్దేశమని ఢిల్లీ-పెకింగ్ మైత్రీయాత్రకుల బృందము నాయకుడు శ్రీ శంకరరావు దేవ్ అన్నారు.

చైనా ప్రభుత్వము తమకు అనుమతి ఇస్తే, చైనాకు వెళ్ళి అక్కడి ప్రజలను కలుసుకొని,వారితోమాట్లాడి ఉభయ దేశాల ప్రజల మధ్య అవగాహనను పెంపొందించేందుకు ప్రయత్నించాలని ఈ యాత్రికులు సంకల్పించారని శంకరరావు విలేఖరులకు నిన్న ఇక్కడ చెప్పారు.

ప్రవేశానుమతికై చైనాకు లేఖ

చైనాలో ప్రవేశించేందుకు తమకు సహాయము చేయవలసిందిగా యాత్రికులు చైనా శాంతి సంఘానికి వ్రాశారనీ, ఇంతవరకు ఎట్టి సమాధానము తమకు అందలేదని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌లో ప్రవేశించడానికి అనుమతి ఇచ్చే విషయమైకూడా పాకిస్తాన్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఇంతవరకు తెలియజేయలేదని శంకరరావు అన్నారు

కావునను, యాత్రికులు తాము ప్రయాణించే రూట్‌కు సంబంధించి ఇంతవరకు తుది కార్యక్రమాన్ని రూపొందించక పోవడమే కాకుండా, చైనా-పాకిస్తాన్ ప్రభుత్వాలు ప్రవేశానుమతి నిరాకరించే పక్షములో ఎట్టి చర్యలు గైకోవాలన్న విషయము కూడా నిర్ణయించుకోలేదన్నారు.

"భాయీ భాయీ" నినాదాలు నిష్ఫలం

"హిందీ-చైనా భాయీ భాయీ" అను పాత నినాదాన్ని పునరుద్ధరించాలని తాము అభిలషిస్తున్నారా అన్న ప్రశ్నకు శ్రీ దేవ్ ఇలా జవాబు చెప్పారు.

"నినాదాలవల్ల లాభంచేకూరుతుందని మేము భావించడములేదు. అంతేకాకుండా దురాక్రమణ దారులన్న విషయం నిజమైనప్పటికీ "చైనీయులు దురాక్రమణదారులు" అని కూడా ఈ యాత్రికులు పిలవడంలేదు." అన్నారు దేవ్.

యాత్రికులు నిన్న ఇక్కడికి అరుదెంచారు. వచ్చేఆదివారంనాడు వారు ఫత్వాకు బయలుదేరి వెళ్తారు.

యు.పి.పై చైనావిమానం: భారత ప్రభుత్వఆక్షేపణ

న్యూఢిల్లీ, మే 25

ఉత్తరప్రదేశ్‌లోని సెహరీగర్వాల్ మీద మే 6వ తేదీన చైనావిమానం ఒకటి ఎగిరినందుకు భారతప్రభుత్వం తీవ్రఆక్షేపణను నేడు చైనా ప్రభుత్వానికి పంపింది.

చైనా విమాన [illegible] తేదీన భారత వాయుపరిధిని [illegible] 60 మైళ్ల వరకూ లోనికి వచ్చినదనీ ఆ విమానం చాలా ఎత్తున ఎగిరినదనీ ఇది భారత సార్వభౌమాధిపత్యం గల వాయుపరిధిని ఉల్లంఘించడమే కావున ఇటువంటి సంఘటనలు జరిగితే ఇక సహించబడదనీ ఆక్షేపణపత్రములో ఉంది.

మధ్యరంగంలో యీ వాయుపరిధి ఉల్లంఘన జరిగింది. చైనా-ఇండియాలు పరిగణించిన అంతర్జాతీయ సరిహద్దుకు ఇది స్పష్టంగా దక్షిణంవైపున జరిగింది. యు.పి. ప్రాంతంపై ఎగిరిన ఈచైనా విమానం ఈశాన్యంగా ప్రయాణించి టిబెట్‌లోకి వెళ్ళిపోయింది.

ట్రాక్టర్‌తో హౌరా ఎక్స్‌ప్రెస్ ఢీకొని 3గురు మృతి

విజయవాడ మే 25

కాపలాదారు లేని లెవెల్ క్రాసింగ్ వద్ద మద్రాసుపోతున్న హౌరా ఎక్స్‌ప్రెస్ ఒక ట్రాక్టరుతో ఢీకొన్న ప్రమాదము దు ట్రాక్టరు డ్రయివరు. అందున్న మరోఇద్దరూ చనిపోయారు

వాల్తేరు- విజయవాడ సెక్షన్‌లో విజయవాడకు 100 కి.మీ లో పిట్ట్ల దూరానగల నవాబ్‌పాలెం-తాడేపల్లిగూడెం స్టేషన్ల మధ్య యీ ఉదయం ఈ ప్రమాదం సంభవించింది.

ఇండియాకు సోవియట్ సహాయం

కొయలీ, బరౌనీ నూనెశుద్ధి కర్మాగారాల విస్తరణకు ఒప్పందం

ఉభయ దేశాల ప్రతినిధుల సంతకాలు పూర్తి

న్యూఢిల్లీ, మే 25

గుజరాత్‌లోని కొయలీ, బీహార్‌లోని బరౌనీ వద్ద నిర్మించబడనున్న నూనెశుద్ధి కర్మాగారాలను విస్తృతపరచడానికి, కేరళలో పాల్‌ఘాట్ సమీపాన పురుచ్చేరి వద్ద ఒక పరికరాల కర్మాగారాన్ని స్థాపించడానికి వలసిన రష్యా సాంకేతిక ఆర్థిక సహాయాన్ని రష్యా నుండి పొందడానికిగాను కుదుర్చుకున్న ఒప్పందాలపై నేడు సంతకాలు జరిగాయి.

భారత ప్రభుత్వం తరపున ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వశాఖ సహాయ కార్యదర్శి శ్రీ కె. ఎన్. సుందరరాజన్, సోవియట్ యూనియన్ తరపున న్యూఢిల్లీలోని రష్యారాయబార కార్యాలయంలోని ఆర్థిక వ్యవహారాల సలహాదారు రొమనోవ్ ఒప్పందాలపై సంతకాలు చేశారు.

ఇండియాలోని సోవియట్ రాయబారి జెన్‌డిత్చోవ్, గనుల ఇంధన మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ దయాళ్ కూడా సంతకాలు జరిగినప్పుడు ఉన్నారు.

నిదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ సెక్రటరీ జనరల్ ఆర్ కె. నెహ్రూ సోవియట్ అధికారుల మధ్య ఇటీవల మాస్కోలో జరిగిన సంప్రదింపుల ఫలితంగా నేడు ఈ ఒప్పందాలపై సంతకాలు జరిగినవి.

నేడు జరిగిన ఈ ఒప్పందాల వల్ల భారత రష్యాల మధ్య సాంకేతికఆర్థిక సహకారాభివృద్ధిలో మరో ముందడుగు వేసినట్టని శ్రీసుందరరాజన్ ఈ సందర్భంలో మాట్లాడుతూవర్ణించారు.

రు. 384 కోట్ల సహాయం

ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిన పటి నుండి రష్యా చేసిన మొత్తము సహాయం 384 కోట్ల రూపాయలనీ, ఇండియా ఆర్థిక వ్యవస్థలోని క్లిష్టమైన రంగాలన్నింటికీ ఈ మొత్తము సహాయం వర్తించిందనీ సుందరరాజన్ అన్నారు.

బరౌనీ, కొయలీ నూనెశుద్ధికర్మాగారాల విస్తృతి చేయడం వల్ల ఇండియాకు పెద్ద మొత్తంలో విదేశీమారక ద్రవ్యం పొదుపు అవుతుందని ఆయన అన్నారు.

బిలాయ్ మాదిరిగానే నేడు ఒప్పందాలపై సంతకాలు చేసిన మూడు ప్రాజెక్టులు జయప్రదంగా తమ లక్ష్యాలను పూర్తి చేయగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరచారు.

స్మృతిచిహ్నం

నేడు జరిగిన ఈ ఒప్పందాల వల్ల భారత రష్యాల మధ్య సాంకేతికఆర్థిక సహకారాభివృద్ధిలో మరో ముందడుగు వేసినట్టగా ఈరోజు చిరకాలం నూతన స్మృతి పథంలో నిలచిపోతుందని శ్రీ రొమనోవ్ అన్నారు.

అతిస్వల్ప కాలంలోనే భారత-రష్యా మధ్య ఆర్థిక, సాంకేతిక సహకారం విపరీతంగా అభివృద్ధి చెందినదని ఆయన అన్నారు.

రష్యా సహాయంతో 32 భారీ పరిశ్రమలు

1956 లో ఒకే ఒక ప్రాజెక్టు బిలాయ్ ఉక్కుకర్మాగారం ప్రారంభించబడింది. ప్రస్తుత సోవియట్ సహాయంతో భారతదేశపు వివిధ పారిశ్రామిక శాఖలలో 32 భారీ పరిశ్రమలు నిర్మించబడుతున్నాయని ఆయన అన్నారు.

కేరళలో కుంభవృష్టి, కటక్‌లో తుఫాను

సింహళంలో వారం దినాలుగా వర్షాలు, వరదలు

ఎర్నాకులం, మే 25

మధ్యకేరళ తీరప్రాంతాల్లో పలచోట్ల గతరాత్రి కుంభవృష్టి తుఫాను గాలి, ఉరుములు మెరుపులతోసాగింది. ఎర్నాకులం, కొచ్చిన్, అలెప్పీ నగరాల్లోని వీధులన్నీ జలమయమైనాయి. కొట్టాయంలో కూడా నిన్న సాయంత్రము 45నిమిషాలపాటు కుంభవృష్టి కురిసింది. నగరంలో టెలిఫోన్, టెలిగ్రాఫ్, విద్యుత్తంతులు తెగిపోయాయి. మరియప్పిల్లి అను గ్రామములో పిడుగు పాటుకు ఒకరు చనిపోయారు. తీరగ్రామమైన కొట్టాపల్లి లో సముద్ర తరంగాలు భూమిని కోసినందునచాలా కొబ్బరిచెట్లు కూలిపోయాయి.

నేడు కూడా వాతావరణం వర్షంతోనేఉంది.

కటక్‌లో తుఫాను

కటక్‌లో ఈ సాయింత్రం 20 నిమిషాలపాటు తీవ్రంగా తుఫానుగాలి వీచి నగరంలో విద్యుత్ ప్రసారం ఆగిపోయింది, టెలిఫోన్ తంతులన్నీ తెగిపోయి 900 టెలిఫోనులు పనిచేయలేదు. కటక్ రేడియో స్టేషన్ కూడా పనిచేయలేదు. చాలా గుడిసెలు కూలిపోయాయి.

సింహళంలో వరదలు

సింహళంలో వారందినాలుగా తీవ్ర వర్షాలు కురుస్తున్నాయి 1947లో మాత్రమే యింతటి వర్షాలు పడ్డాయనుకుంటున్నారు. దక్షిణ సింహళంలో బినగంగానది పరివాహప్రదేశంలో వరదలవల్ల 7 వేల కుటుంబాలు నిరాశ్రయమైనాయట రైళ్ళ రాకపోకలు కూడా తీరప్రదేశాల్లో నిలిచిపోయాయి. కొలంబోలోనే 500 కుటుంబాలు నిరాశ్రయమయ్యాయి.

నిడుముక్కల పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

హైదరాబాదు, మే 25

గుంటూరు తాలూకా నిడుముక్కల గ్రామ పంచాయతీ అధ్యక్షపదవినుంచి శ్రీ నేపల్లి వీరయ్యను 1963 జూన్ 10 వ తేదీ నుంచి తొలగించడానికి గుంటూరు రెవెన్యూడివిజనల్ ఆఫీసరు ఉత్తర్వు చేశారు.

రాష్ట్రంనుంచి బంగారు తీగెల ఎగుమతి

హైదరాబాద్, మే 25

1963వ సంవత్సరములో స్వచ్ఛందధాన్య సేకరణ పథకంలో పాల్గొన్న మిల్లర్లకు, వర్తకులకు ఆంధ్రప్రదేశ్ నుంచి మహారాష్ట్రకు గానీ లేదా గుజరాత్‌కు కానీ లేదా ఈరెండు రాష్ట్రాలకు కానీ భారతప్రభుత్వము నిర్దేశించిన పరిమాణము మేరకు మొత్తము 15వేల టన్నులవరకు బంగారుతీగెలు బియ్యాన్ని ఎగుమతి చేయడానికై పర్మిట్లు జారీ చేసేందుకు తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరుల ధాన్యం కొనుగోలు అధికారులకూ, నెల్లూరు, వరంగల్, నిజామాబాదు జిల్లాల ధాన్యం కొనుగోలు తహశీల్దార్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారం ఇచ్చింది. ఈ అధికారులు తమ తమ అధికార పరిధులలో మిల్లర్లకు వర్తకులకు పర్మిట్లు జారీచేస్తారు.

ఆయుధ పోటీ తగ్గించాలి

ఐక్యరాజ్యసమితి తీర్మానం

న్యూయార్క్, మే 25

ఆయుధ పోటీ తగ్గించాలనీ, ఆయుధ పరీక్షలు నిలిపివేయాలనీ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 96 ఓట్లు రాగా ఎవరూ వ్యతిరేకించలేదు. ఫ్రాన్సు, చైనా, క్యూబా, రుమేనియా, అల్బేనియా, ఉక్రెయిన్ ఓటుకు దూరంగా ఉండిపోయాయి.

ఈ తీర్మానం ప్రకారం ఆయుధ పోటీ తగ్గించడానికి, ఆయుధ పరీక్షలు నిలిపివేయడానికి ఒప్పందం కుదిరేవరకు ఆయుధ పరీక్షలు జరపకుండా ఉండాలని ఆయా దేశాలకు సూచించడమైనది.

బొంబాయికి నెహ్రూ రాక

బొంబాయి, మే 25

గోవాలో మూడురోజుల పర్యటన పూర్తిచేసుకుని ప్రధానమంత్రి నెహ్రూ పాంజిమ్‌నుండి విమానంలో నేటి ఉదయము బొంబాయికి చేరుకొన్నారు. శాంతాక్రజ్ విమానాశ్రయంలో ప్రధానమంత్రికి గవర్నరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్, ముఖ్యమంత్రి కన్నంవార్, బొంబాయి మేయరు ఉన్నతోద్యోగులు స్వాగతం చెప్పారు.

455 మంది చైనా పౌరులు మద్రాస్‌కురాక

మద్రాస్, మే 25

రాజస్థాన్‌లోని దియోలి శిబిరం నుండి 455 మంది చైనా పౌరులను తీసుకెళ్తున్న ప్రత్యేక రైలు నేటి ఉదయం మద్రాసుకు చేరుకుంది.

చైనా ప్రభుత్వం పంపిన నౌకలో వారు నేడు వెళ్తారు.

శ్రీ కవిరాజ మోహన్

ప్రభుత్వ ఆయుర్వేద బోర్డు ఉపాధ్యక్ష పదవి

విజయవాడ, మే 25

ఆంధ్రఆయుర్వేదబోర్డు సమావేశం డా॥ వై. సూర్యనారాయణ అధ్యక్షతన హైద్రాబాద్‌లో 18, 19 తేదీల్లో జరిగింది. ఉపాధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ ఎన్నికైనారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ బ్రిటన్ పర్యటన

జూన్ 12 నుండి పదిదినాల కార్యక్రమం

లండన్, మే 25

భారతరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ 12 నుండి 22వ తేదీవరకూ బ్రిటన్‌లో పర్యటించనున్నారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ జూన్ 12న గాట్విక్ విమానాశ్రయం చేరి అక్కడినుండి రైలులో లండన్ వస్తారు స్టేషన్‌లో ఎలిజబెత్ రాణి స్వాగతమిస్తుంది. మరునాడాయనకామన్వెల్తు ఇన్‌స్టిట్యూట్‌లో కెనడా చిత్రకళా ప్రదర్శనాన్ని ప్రారంభించి ఆ సాయంత్రము రాణి గౌరవార్థం విందుచేస్తారు. 14,15 తేదీల్లో ఆయన స్కాట్లాండ్ వెళ్ళి వస్తారు. ప్రపంచంలో రెండవ పెద్దదైన రేడియో టెలిస్కోపు ఉన్న జోడ్రెల్ బ్యాంకును రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ 17న సందర్శిస్తారు. మర్నాడు బెర్కెలీ పవర్ స్టేషన్‌కు వెళ్తారు. ఆ సాయంత్రం ఆక్సుఫర్డు యూనివర్సిటీలో గడుపుతారు.

19వ తేదీన డా॥ రాధాకృష్ణ మేక్సు పియర్ జన్మస్థానానికి వెళ్ళి అక్కడ "జూలియస్ సీజర్" నాటిక ప్రదర్శనం తిలకిస్తారు. ఆయన జూన్ 20న వన భోజనం ఏర్పాటు చేస్తారు. మర్నాడు థేమ్స్ నదిలో నౌకావిహారం జరుపుతారు. 22వ తేదీ ఉదయం లండన్ నుండి భారత దేశానికి బైలుదేరుతారు.

డా॥ రఘువీర సేవా నిరతికి ప్రముఖుల జోహార్లు

హైద్రాబాదు, మే 25

సుల్తానుబజారుఆర్యసమాజ్‌మందిర్‌లో శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త యం-ఎల్-ఏ అధ్యక్షతన మొన్న జరిగిన ఒక సమావేశంలో అఖిలభారతీయ జనసంఘ అధ్యక్షులు డా॥ రఘువీరమృతికి సంతాపం తెలుపుతూ సానుభూతి తీర్మానం చేయబడినది. సమావేశంలో పండిత నరేంద్రజీ డా॥ రఘువీర సేవానిరతిని ప్రస్తావించి ఆయన కుటుంబానికి జోహార్లు అర్పించారు. సర్వశ్రీ గంగారాంజీ, బుద్ధదేవ్‌జీ, మున్నాలాల్, ఓంప్రకాశ్ మదన్ మోహన్ విద్యాలంకార్ ప్రభృతులు డా॥ రఘువీర జీవిత విశేషాలను పేర్కొంటూ ఉపన్యసించారు. సమావేశ సభ్యులు 2నిమిషాలు మౌనాన్ని పాటించి సంతాపతీర్మానాన్ని ఆమోదించారు.

రష్యాచే మరో కాస్మోస్ ప్రయోగం

మాస్కో, మే 25

రష్యా నేడు మరో స్వయంచలన కాస్మోస్ ఉపగ్రహాన్ని రోదసిలోకి ప్రయోగించినట్లు టాస్ ప్రకటించింది.

మల్టి కాంప్లెక్స్

ఇంజక్షను

నరముల బలహీనతకు, అనేక రకములైన విటమినుల లోపమువలన కలుగు బాధలకు,

రామ బాణము, 10 మి.లి. వయలు రు. 8-50 పోస్టేజి రు. 1-25

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ- 2.

శోభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ చవితి రా 10-40 ఆర్ద్రా ఉ 6-26 పునర్వసు తె 5-35 సా వ 6-1 మొ: 7-26 వరకు (శాలివాహన శకము: 5-3-1885) 26-5-1963 అది వారము

శోభకృత్ సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి రా 9-36 పుష్యమి తె 5-31 వ వ 1-33 మొ: 3-9 వరకు శాలివాహన శకము: 6-3-1885, 27-5-1963 సోమవారము

"అనఘా మోక్షము తెఱంగిది విను మోక్షణ మిట్లు పంచ వింశకు నకుం గాం గనినది యతండు ప్రకృతిం దనుఁగాఁ గొని తద్గుణములఁ దగులుటవలనన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

26 మే 1963

అది వారము

కొత్తగూడెంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

—(o)—

ప్రపంచ బ్యాంకుకు అనుబంధితమైన అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కొరకు రెండు కోట్ల డాలర్లను అప్పుగా యిచ్చుటకు నిశ్చయించినదని తెలియుచున్నది. అంతర్జాతీయ అభివృద్ధిసంస్థ నుండి లభ్యమగుచున్న యీ రెండుకోట్ల డాలర్ల డబ్బు మనరాష్ట్రములోని కొత్తగూడెంలో 1 లక్షా, 20 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రమును నిర్మించుటకు అవసరమైన డబ్బులో యిది సగము మాత్రమే. రాష్ట్రములోని విద్యుచ్ఛక్తి కొరతను తీర్చడానికి తృతీయ ప్రణాళిక కాలములో 1 లక్షల 80 వేలకిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుటకు రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించి కొన్ని చర్యలను తీసుకొన్నది. ఇట్టి చర్యలలోని భాగమే కొత్తగూడెం విద్యుచ్ఛక్తి పథకము.

విద్యుచ్ఛక్తి కొరత వలన యింతకాలము మన రాష్ట్రములో వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధి పథకాలకు యెంతో నష్టము జరిగినది మన రాష్ట్రములో వ్యావసాయిక, పారిశ్రామిక రంగములయందు విద్యుచ్ఛక్తి అవసరము అత్యధికముగా పెరుగుచున్నది కాని విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరుగుట లేదు. 1936 వ సంవత్సరము నాటికి మన రాష్ట్రములో 6 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అవసరము కాగలదని అంచనా. ఇంత విస్తృతమైన అవసరాల దృష్ట్యా కొత్తగూడెం కేంద్రములో ప్రస్తుతము వీలయినదానికన్నను రెట్టింపు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి ఉద్దేశించబడుచున్నది. అంతేకాక కొద్ది సంవత్సరాల కాలములో కొత్తగూడెం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రములో పది లక్షల కిలోవాట్ల వరకు ఉత్పత్తిని పెంచవలెనను ఆలోచన గూడ ఉన్నది. మొత్తముమీద మన రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలయందు కొత్తగూడెం విద్యుచ్ఛక్తి కేంద్రము ప్రముఖమైనపాత్రను నిర్వహించనున్నదని చెప్పవచ్చును.

మన విద్యుచ్ఛక్తి అవసరాలలో మూడింట రెండువంతులు పరిశ్రమలకు సంబంధించినవి. ఉక్కు, ఇనుము ఉత్పత్తి కేంద్రాలు ఎరువుల కర్మాగారము మొదలుకొని రేయాను, రబ్బరు తదితర అనేక పరిశ్రమలు మన రాష్ట్రములో స్థాపించబడే అవకాశాలు కనుపించుచున్నవి. వివిధములైన పరిశ్రమలస్థాపనకు అవసరమైన సహజ సంపద ముడి సరుకులు, వనరులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అపరిమితముగా ఉన్నప్పటికిని విద్యుచ్ఛక్తి కావలసినంత లభ్యము కాని కారణమున పారిశ్రామిక ప్రగతి చెప్పదగినంత జరుగుట లేదు. మన రాష్ట్రము వెలుపలి పారిశ్రామిక వేత్తలు యెందరో విద్యుచ్ఛక్తి సదుపాయాలు లేవన్న అభిప్రాయముతో ఆంధ్రప్రదేశులో పరిశ్రమలను స్థాపించుటకు జంకుచున్నారు. కేవలము పరిశ్రమల కొరకేగాక మన రాష్ట్రములో వ్యవసాయమును అత్యాధునిక పద్ధతుల ద్వారా అభివృద్ధి చేయుటకు గూడ విద్యుచ్ఛక్తి యెంతో అవసరము. ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్‌లో వ్యావసాయిక అవసరాలకు సైతము తగినంత విద్యుచ్ఛక్తి లభ్యమగుట లేదు. అంతర్జాతీయ అభివృద్ధిసంస్థవంటి సంస్థలు అందించుచున్న సహాయాన్ని సద్వినియోగ పరచి రాష్ట్రములో తగినంత విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము గట్టి కృషి జరుపవలసి యున్నది

కిరోసిన్ వర్తకులకు రూ 30 లు జరిమానా

దుకాణాలలో ధరలు పట్టికలుంచనందుకు

హైద్రాబాదు, మే 25

కిరసనాయిలు దుకాణదార్లు లక్ష్మయ్య, ఇబ్రహీం అనువారలు తమ దుకాణాలలో కిరోసిన్ ధరలపట్టికలుంచకుండా వ్యాపారం చేస్తున్నారన్న ఆరోపణను నగర 8 వ మేజిస్ట్రేట్ శ్రీ వై. వి. ఆర్. నరహరిరావు నిన్న విచారించి వారికి విడివిడిగా రూ 30 లు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ధరలపట్టిక లుంచనందుకు యీ యిద్దరు వర్తకులను నైజాబాదు పోలీసు సబ్సిస్పెక్టరు శ్రీ శీతల్ ప్రసాద్ అరెస్టుచేసి వారిమీద దేశరక్షణ చట్టంకింద కేసు పెట్టారు.

కోదాడ్‌లో దుస్తుల తయారీ కేంద్రం

6 వేలు అంచనా ఖర్చుతో నిర్వహించుటకు సమితి నిర్ణయం

నల్లగొండ, మే 25

కోదాడ్ పంచాయతీ సమితిలోని పరిశ్రమలు, మహిళా సంక్షేమం విభాగాలకు చెందిన స్థాయీ సంఘసభ్యులు గత బుధవారంనాడు శ్రీయం. నాగేశ్వరరావు (సమితిఅధ్యక్షులు) అధ్యక్షతన సమావేశమై రూ 6వేలు అంచనా ఖర్చుతో ఒక యేడాదిపాటు దుస్తుల తయారీ కేంద్రమును కోదాడ్‌లో నిర్వహించుటకు నిశ్చయించారు.

ఈ దుస్తుల తయారీ కేంద్రంలో 20 మంది మహిళలకు మహిళా సంక్షేమ కార్యక్రమంక్రింద కుట్టుపని అల్లిక, ఎంబ్రాయిడరీలందు శిక్షణ యివ్వబడుతుందని సభ్యులకు శ్రీ నాగేశ్వరరావు తెలిపారు.

వడ్రంగిపని వారికి, ఇనుపపనివారికి ప్రత్యేకముగా ఒక కామన్ ఫెసిలిటీ సెంటరును రూ 18 వేలు ఖర్చుతో కోదాడ్‌లో నెలకొల్పి నిశ్చయిస్తూ స్థాయీసంఘ సభ్యులు మరో తీర్మానము చేశారు.

ఈ సెంటరులో వ్యవసాయానికి వుపయోగపడే పరికరాలు తయారు చేయబడుతాయి.

మేలురకపు సామాగి మొదలైన వాటి కొరకు వెయ్యిరూపాయలు (సబ్సిడీస్కీం 50 శాతంక్రింద) ప్రత్యేకించబడినవి. ఆరోగ్య పారిశుధ్యయేర్పాట్లు నిమిత్తం రూ 4 వేలు మంజూరు చేయబడినవి. ఆడియోవిజుయల్ ఎడ్యుకేషన్ మెంటును ఖరీదు చేయుటకై రూ 15 వేలు యివ్వవలసిందని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతూ సమితి స్థాయీ సంఘం తీర్మానం చేసింది.

(ఎ ఎస్. ఎస్.)

సహకార సంఘాలద్వారా చక్కెర పంపిణీ

న్యూఢిల్లీ, మే 25

పోరుకు సహకార సంఘాలకు ప్రాథమిక సహకార సంఘాలు లేదా వాటి శాఖలద్వారా అమ్మకం జరిపే నిమిత్తము 1963వ సంవత్సరపు చక్కెర కంట్రోలు ఉత్తరువు-క్రింద చక్కెర సరఫరా సక్రమంగా జరిగేలా చూడవలసిందనీ ఈవిషయమై వెంటనే చర్య తీసుకోవలసిందనీ కేంద్ర సమాజాభివృద్ధి సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖ వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా ఇచ్చింది.

చక్కెర కంట్రోలు ఉత్తరువు ద్వారా కేంద్ర ప్రతిరాష్ట్రానికి, కేంద్రపాలిత ప్రాంతానికి నెలసరి చక్కెర కోటాలు కేటాయించడానికి వీలు కల్పించబడింది. ఇలా నెలసరి కోటాలు నిర్ణయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆమొత్తము కోటాల మేరకు చక్కెర సరఫరాచేసే ఫ్యాక్టరీల పేర్లు, ఆయా ఫ్యాక్టరీలలో ఎంత చక్కెర ఉన్నది వివరాలు తెలియచేసి వివరణను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు పంపుతుంది.

దాంతోపాటు కేటాయించిన కోటాల ప్రకారము ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు లేదా వాటి తాలూకు ప్రతినిధులకు సరుకు అందచేయవలసిందిగా ఫ్యాక్టరీలకు ఆదేశాలు పంపుతుంది.

రాష్ట్ర ప్రభుత్వాలు ఆ మొత్తము కోటాలను ప్రాంతాలవారీగాకోటాలు నిర్ణయించి ఆ ప్రాంతానికి కేటాయించిన కోటాప్రకారం ఆయా ఫ్యాక్టరీల నుంచి చక్కెర తీసుకొని వెళ్ళడానికి లైసెన్సుగల చక్కెర వర్తకులను నామినేటు చేస్తాయి. అన్ని ప్రాంతాలకూ సమముగా సరసమైన ధరలకు చక్కెర పంపిణీ కావడమే ఈ కేంద్ర పథకంయొక్క లక్ష్యం.

దేశంలో పట్టణ ప్రాంతాలలో వాడకందారుల సహకార సంఘాలు ఏర్పాటు చెయ్యడానికీ, గ్రామ ప్రాంతాలలో సహకార మార్కెటింగ్ సంఘాలు, గ్రామ సంఘాల ద్వారా వాడకం సరుకులు పంపిణీ జరపడానికి గాను ఉద్దేశించిన రెండు కేంద్ర పథకాల విజయం చాలవరకు సరసమైన ధరలకు పెద్ద మొత్తాలలో సరుకుల కొనుగోలు నిమిత్తము జరిగే ఏర్పాట్లపై ఆధారపడి ఉంటుందని ఇటీవల ఒక లేఖలో కేంద్ర సమాజాభివృద్ధి సహకార వ్యవహారాల మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియచేసింది.

ఈ సందర్భముగా చక్కెర కంట్రోలు ఉత్తరువు క్రింద చక్కెర పంపిణీ కార్యక్రమములో సహకార సంఘాలు చురుగ్గా పనిచేసేలా చూడవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలను ఇప్పుడు కోరడమైంది. ఇంతేకాక గుర్తించిన వ్యాపార సంస్థలుగా పని చేయవలసి ఉన్న సహకార సంఘాలన్నింటికీ చక్కెర వ్యాపారం చెయ్యడానికి లైసెన్సులు మంజూరు అయ్యేలా చూడవలసిందని కూడా రాష్ట్రప్రభుత్వాలను కోరడంజరిగింది.

వాడకందారుల కోసం సహకార విక్రయ కేంద్రాలు ఏర్పాటైన నగరాలు, పట్టణాలలో ఆటోకు విక్రయశాలలను ఫ్యాక్టరీలనుంచి చక్కెర తీసుకొని రావడానికి, వాడకందారుల సహకార సంఘాలకు చక్కెర పంపిణీ చెయ్యడానికీ ప్రభుత్వ ప్రతినిధులుగా నియమించవచ్చును. ఇక గ్రామప్రాంతాలలో జిల్లా లేదా ప్రాథమిక మార్కెటింగ్ సంఘాలను ప్రభుత్వ ప్రతినిధులుగా నియమించవచ్చును. ఈ సంఘాలు తమ శాఖలద్వారా చక్కెర పంపిణీ నిర్వహిస్తాయి.

వాడకందారుల కోసం సహకార విక్రయ కేంద్రాలు ఇంకా ఏర్పాటు కాని ప్రాంతాలలో ఆరాష్ట్ర కేంద్ర మార్కెటింగ్ సహకార సంఘాన్ని చక్కెర సేకరణకు తమశాఖలద్వారా లేదా ఇతర సహకారసంఘాలద్వారా ఆ ప్రాంతాలలో చక్కెర పంపిణీ నిమిత్తం ప్రభుత్వ ప్రతినిధిగా నియమించవచ్చును.

నవజీవన్ బాలికావిద్యాలయంలో మల్టీపర్పస్ (హెచ్.ఎస్.సి.) పరీక్షా ఫలితాలు 91 శాతం

హైద్రాబాదు, మే 25

నవజీవన్ బాలికా విద్యాలయం నుంచి యీ సంవత్సరం మార్చిలో జరిగిన మల్టీపర్పస్ (హెచ్. ఎస్. సి.) పరీక్షకు హాజరయిన 22 మంది విద్యార్థినులలో 20 మంది కృతార్థులయ్యారు. దీనిదృష్ట్యా హెచ్.ఎస్.సి. మల్టీపర్పస్ పరీక్ష ఫలితాలలో, నవజీవన్ బాలికా విద్యాలయం కు యీయేడాది 91 శాతం లభించింది. రాంకోట్‌లోని మహిళా నవజీవన్ మండల్ ఆధ్వర్యాన యీ విద్యాలయం నిర్వహించబడుచున్నది. ఈ విద్యా సంవత్సరం ఈ విద్యాసంస్థను కాలేజీగా రూపొందించే యేర్పాటు జరుగుతున్నట్లు మహిళా నవజీవన్ మండల్ కార్యదర్శి శ్రీమతి సీతా యుద్ధవీర్ తెలుపుతున్నారు.

దేశంలో ఖనిజ పరిశ్రమాభివృద్ధి: సలహా మండలి

న్యూఢిల్లీ, మే 25

భారత ఖనిజ పరిశ్రమను త్వరిత గతిని అభివృద్ధి చేసేందుకు తీసుకోదగు చర్యలను గురించి యీ నెల 30వ తేదీన బెంగుళూరులో ప్రారంభమయ్యే అఖిలభారత ఖనిజ పారిశ్రామిక సలహామండలి 11వ సమావేశంలో చర్చలు జరుగుతాయి.

ముడి ఇనుము ఎగుమతులకు మండలాలవారీగా లక్ష్యాలు నిర్దేశించడం మంచిదా కాదా అన్న విషయాన్ని తమ రాష్ట్రంలో ఖనిజ పరిశ్రమ పై ప్రత్యక్ష పన్నులను గానీ, పరోక్షపు పన్నులను గానీ లేదా సెస్సును గానీ విధించేముందు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించాలన్న ప్రతిపాదనను యీ సమావేశం పరిశీలిస్తుంది.

ఖనిజ పరిశ్రమాభివృద్ధివధకం నిర్వహణకుగాను రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సహాయాన్ని పెంపొందించడం అవసరమని సూచించబడింది.

బడుగు రాష్ట్రాలలో భారత భూగర్భ సర్వేశాఖ సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిని నిర్వహించాలని యీ మండలి సిఫార్సు చేయనున్నది.

హత్యోదంతంతెలిపిన ఆకాశరామన్న ఉత్తరం

అనుమానం పై అన్నదమ్ముల అరెస్టు

తాడేపల్లిగూడెం, మే 25

ఒక ఆకాశరామన్న ఉత్తరం హంతకులుగా అనుమానించబడుతున్న సోదరులిద్దరిని పోలీసులకు పట్టించినట్లు తెలుస్తున్నది.

ఘంటా సూర్యనారాయణ హత్య సందర్భంలో కొవ్వూరు పోలీసులు అనుమానంపై ఇలరత్నయ్యను అతని సోదరుడు పోతురాజును అరెస్టు చేశారు.

ఈ సోదరులిద్దరు ఒక చోరీ సందర్భంలో ఘంటాసూర్యనారాయణను అనుమానితుని తీవ్రంగా కొట్టారని దాని వల్ల అతడు మృతిచెందగా వాని శవాన్ని పాతిపెట్టారని చెప్పబడుచున్నది.

ఆకాశరామన్న ఉత్తరంలోపేర్కొనబడ్డ అంశాలను అధారం చేసుకొని పోలీసులు హత్య సంఘటనను గురించి దర్యాప్తు చేయప్రారంభించారు.

(ఎ. ఎస్. ఎస్.)

శ్రీ జె.బి.ముత్యాల్‌రావు

హైద్రాబాద్, మే 25

టెరిటోరియల్ ఆర్మీ, లోక్ సహాయ సేనకు సంబంధించిన వ్యవహారాలలో తగు సలహాల నివ్వడానికై రక్షణ మంత్రిత్వశాఖ శ్రీ జె. బి. ముత్యాల్‌రావును అడ్వైజరీ కమిటీ సభ్యునిగా నియమించింది.

ఏలూరులో 20 ఇండ్లు పరశురామ ప్రీతి

వృద్ధురాలికి గాయాలు

తాడేపల్లిగూడెం, మే 25

ఏలూరులో గతవారం తటస్థించిన అగ్నిప్రమాదంలో 20 ఇండ్లు దగ్ధమయ్యాయి. అగ్నిప్రమాదం సంభవించినస్థలంలో ఒక వృద్ధురాలు అగ్నిజ్వాలనుంచి తనడబ్బును జాగ్రత్త చేసుకొన ప్రయత్నించి గాయాలకు గురిఅయినదని ఆమె ఆస్పత్రిలో కోలుకుంటున్నదని తెలుస్తున్నది.

వ్యవసాయమంత్రి కుమార్తె వివాహం

హైద్రాబాదు, మే 25

రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ, బలరామిరెడ్డి తమ కొమార్తె కు॥ ఇందిర వివాహం నేడు తిరుపేటలోని తమ నివాసంలో జరిపారు. వరుడు (వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ టి.వి. రెడ్డి కుమారుడు శ్రీ రఘులింగారెడ్డి.)

ఈ వివాహానికి హాజరయి వధూవరుల నాశీర్వదించిన ప్రముఖులలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, తదితర మంత్రులు, శాసనసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, అధికారులు, అనధికారులు కలరు.

శ్రీ కె. ఎస్. దత్తు

హైదరాబాద్, మే 25

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల సమాఖ్య అభ్యర్థనను పురస్కరించుకొని రాష్ట్రప్రభుత్వము డా॥లోహిదే స్థానే లేబర్ అడ్వైజరీ బోర్డులోని పాలకవర్గ ప్రతినిధులలో ఒకరుగా సమాఖ్య అధ్యక్షులు శ్రీ కె. ఎస్. దత్తునునియమించుటకునిశ్చయించింది

భారత-చైనా సరిహద్దు సమస్య

ప్రశ్నోత్తరాలు : 3

న్యాయశాస్త్ర దృష్ట్యా మక్‌మాహన్ రేఖ ప్రామాణికమా? చైనాదోరణి ఏమిటి?

మక్‌మోహన్ రేఖ ఏది? అంతర్జాతీయ న్యాయశాస్త్ర దృష్ట్యా యీ రేఖ ప్రామాణికమా? ఈ రేఖను గురించి చైనా ప్రభుత్వ ధోరణి ఏమిటి? ఇతర సందర్భాలలో చైనా మక్‌మాహన్ రేఖను గుర్తించిందా?

సమా:- భారతదేశంలో ఈశాన్య సరిహద్దుపట్టీ ప్రాంతానికీ చైనాలో టిబెట్ ప్రాంతానికీమధ్య సరిహద్దును మక్‌మోహన్ రేఖగా వ్యవహరిస్తున్నారు. 1914లో సిమ్‌లాలో జరిగిన సమావేశంలో చైనా, టిబెట్‌ల ప్రతినిధులూ, ఈనాడుభారతదేశాన్ని పాలిస్తున్న బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి సర్ హెన్రీ మక్‌మోహన్‌లు పాల్గొన్నారు.

ఆయన పేరిట యీ సరిహద్దును మక్‌మోహనన్ రేఖగా వ్యవహరిస్తున్నారు. 1914మార్చి 24 వ తేదీన ఈ రేఖను ఇండియా, టిబెటులు ఆమోదించాయి. ఇండియా, చైనా, టిబెటులప్రతినిధులు సంతకాలు చేసిన ముసాయిదా ఒప్పందానికి అనుబంధముగా జతపరచిన పటంలో యీ రేఖ చూపబడింది.

ఇండియా, టిబెట్‌లమధ్య సంప్రదాయ సిద్ధంగా వస్తున్న సరిహద్దే మక్‌మోహన్ రేఖగా ప్రసిద్ధిపొందింది, అంతర్జాతీయ న్యాయశాస్త్ర సూత్రప్రకారం మార్పుచెందని సహజ లక్షణాలుగల సంప్రదాయసిద్ధమైన సరిహద్దు ప్రామాణికమైన సరిహద్దే. అది వేరే నిర్దేశించబడనక్కరలేదు.

మక్‌మోహన్ రేఖ "చట్ట విరుద్ధమైన" రేఖ అని చైనా వర్ణించింది. 1914నాటి సిమ్‌లా ఒప్పందాన్ని చైనా ఎన్నడూ ఆమోదించలేదనీ భారతదేశంతో ఒప్పందం కుదుర్చుకునే హక్కు టిబెటుకు లేదనీ చైనా వాదిస్తోంది. కాని అంతర్జాతీయ న్యాయశాస్త్రం ప్రకారం యీరెండు వాదాలూ, చెల్లవు. చైనా టిబెటుల ప్రతినిధులు సమానమైన హోదాలో 1914లో జరిగిన సిమ్‌లా సమావేశములో పాల్గొన్నారు.

ఈ ఒప్పందంపై సంతకం పెట్టడానికి టిబెటుకు హక్కు లేదని చైనా చెప్పేదలుచుకుంటే యీ ఒప్పందము జరిగినప్పుడూ లేదా ఆ తర్వాత కొంతకాలములోగానూ చైనా ఆక్షేపణ తెలుపవలసివుంది. కాని చైనా చిరకాలం మౌనముగానేవుంది. న్యాయశాస్త్రంలో ఎస్టాపెల్ సూత్రం ప్రకారము చైనా మౌనానికి అర్థం సిమ్‌లా సమావేశం నిర్ణయాలను తాను అంగీకరించినట్లే.

టిబెటుకు హక్కు లేదనడం తప్పు

అలా కాకపోయినా, సిమ్‌లా ఒప్పందంపై సంతకం చేసేందుకు టిబెట్‌కు హక్కులేదనడం కూడా తప్పే. ఎందుకంటే గతంలో టిబెటు ఎన్నో సంధులుచేసుకుంది. ఆ సంధులు దశాబ్దాలతరబడి అమలులోవున్నాయి కూడాను. లడఖ్, కాశ్మీరులతో 1842లో టిబెటు చేసుకున్న సంధి పశ్చిమాన టిబెటు తాలూకు సంప్రదాయసిద్ధమైన సరిహద్దులను ధృవపరిచింది. వర్తక సంబంధాలను క్రమబద్ధంచేసింది. ఈతరువరకూ కూడా ఆ సంధి అమలులో వుంది. అలాగే 1856 నాటి నేపాలు-టిబెటు సంధి కూడా వందేళ్ళపాటు అమలులో వుంది. 1956లో నేపాలు-చైనాసంధి జరిగిన అనంతరం అది రద్దయింది.

మక్‌మోహన్ రేఖ బర్మావైపు నుంచి కూడా పోతుంది. ఎట్టిమార్పు లేకుండా చైనా మక్‌మోహన్ రేఖలో ఆ భాగాన్ని ఆమోదించింది. దానిని సంప్రదాయసిద్ధమైన సరిహద్దు రేఖగా చైనా గుర్తించింది. ఆ రేఖ ఆధారంగా జరిగిన చైనా-బర్మా సరిహద్దు ఒప్పందంపై 1960 జనవరిలో సంతకాలు జరిగాయి.

చైనా స్వాహా చేసిన 32వేల చ.మైళ్ళ భారత భూభాగం

ప్రశ్న:- అక్టోబరు 20న ప్రారంభమైన దాడికి పూర్వం చైనా భారత భూభాగంలో ఎంత విస్తీర్ణాన్ని కాజేసింది? దాడి జరిపి ఎంత విస్తీర్ణాన్ని స్వాధీనపరుచుకుంది?

సమా:- 1962 అక్టోబరు 20 వ తేదీన భారీయెత్తు దాడి జరపడానికి పూర్వం చైనా రహస్యంగానూ, కొద్దికొద్దిగానూ మొత్తం దాదాపు 12 వేల చదరపు మైళ్ళ భారత భూభాగాన్ని స్వాహా చేసింది. దాడి ఫలితంగా మరో 20 వేల చదరపు మైళ్ళ భారత భూభాగాన్ని కాజేసింది.

భారత శాంతి విధానం

ప్రశ్న:- 1959 నుంచీ అంతకు పూర్వంనుంచీ, చైనా సామ్రాజ్య విస్తరణతత్వాన్ని గురించి భారతదేశానికి తెలుసు. అయితే భారతదేశము ఎందుకు ప్రమత్తంగా వుంది?

సమా:- భారత, చైనా సరిహద్దు సమస్య పరిష్కారానికి భారతదేశము శాంతియుత పద్ధతులనే అనుసరించ నిశ్చయించుకుంది. అంతేకాదు భారతదేశం మిత్రదేశమనీ పంచశీలసూత్రాలలో నమ్మకముందనీ చైనా చెప్పిన మాటలు చిత్తశుద్ధితో కూడుకున్నవని భారతదేశం నమ్మింది. (ఇది పొరపాటని తరువాతి సంఘటనలు నిరూపించాయి.)

ఇలా చైనాను నమ్మినదువల్లనే అంతకుముందు చైనాదళాలు కొద్దికొద్దిగా భారత భూభాగములోకి చొచ్చుకువస్తూ మన ప్రాంతాన్ని కాజేస్తువున్నా యివి స్థానిక సైనిక దళవాయిలు చేస్తున్న పొరబాట్లనీ, చైనాప్రభుత్వం వారిని సరిదిద్దగలదనీ భారతప్రభుత్వం భావించింది.

భారత-చైనాసరిహద్దువివాదాన్ని భారీయెత్తున దాడిజరిపి పరిష్కరించుకోవాలని చైనా చూస్తుందని భారత దేశం కలలో కూడా అనుకోలేదు.

చైనా దాడిజరిపిన ఒక వారానికి అంటే 1962 అక్టోబరు 27 వ తేదీన ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇతర దేశాల ప్రభుత్వాధినేతలకు వ్రాసిన లేఖలో ఇలా పేర్కొన్నారు.

పొరుగుదేశాలతో మాకుగల విభేదాలను శాంతియుతపద్ధతులలో పరిష్కరించుకోవాలనే మా ప్రయత్నము. అందుకే లడఖులో అయిదేళ్ల క్రితము చైనా దురాక్రమణ ప్రారంభమైనప్పుడు మేము ఓర్పునూ, సహనాన్నీ చూపాం. చైనాదళాలు 12వేలచదరపు మైళ్ళ భారత భూభాగాన్ని స్వాధీనపరుచుకున్నప్పటికీ, క్లిష్ట పరిస్థితిని కల్పించకుండా మేము శాంతియుతమైన, గౌరవప్రదమైన పరిష్కారానికి అవకాశాలను గురించి పరిశీలిస్తూ వచ్చాం.

చైనాకూడా శాంతినే కోరుతుందన్న నమ్మకంతోనూ, స్వీయ వనరులను దేశఆర్థికాభివృద్ధికే వినియోగించాలన్న ఆదుర్దాతోనూ చైనా భారీయెత్తున జరిపిన దాడిని తట్టుకునేందుకు భారతదేశం సన్నద్ధం కాలేదు.

పాకిస్తాన్ పెడసరితనమే చర్చల వైఫల్యానికికారణం

కాశ్మీర్ తత్సంబంధమైన మిగతా విషయాలను గురించి భారత- పాకిస్తాన్ దేశాల మధ్య జరిగిన సంప్రదింపులు భగ్నమయిపోవడం విషయమై ప్రధానమంత్రి మొట్టమొదటిగా బహిరంగ వ్యాఖ్యానం చేసింది గోవా ముఖ్యపట్టణమయిన పాంజిమ్‌లో.

ఇది కేవలం కాకతాళీయంగా జరిగింది మాత్రమే కాదేమో! ప్రతి భారతీయుడి దృష్టిలోనూ గోవా అనేది ఒక విశిష్టతకు చిహ్నంగా ఉంటుంది. స్వాతంత్ర్యమూ గౌరవ ప్రతిష్ఠలు అనే మన అత్యంత అభిమాన సూత్రాల విషయానికి గోవా ఒక ప్రబలనిదర్శనం. గోవా ముఖ్యపట్టణంలో ఉండి ప్రతిభారతీయుడూ గొప్పఘనకార్యం సాధించిన సంతృప్తి వెలిబుచ్చగలడు.

వలసపాలన తాలూకు వాసన ఏమీ మిగలకుండా మాతృదేశాన్ని విముక్తి చేయగలిగానన్న ఊహ తట్టినప్పుడు అతని హృదయం ఆనందంతో పరవళ్ళు తొక్కుతుంది. దేశగౌరవానికీ, నమ్రతకూ ఏర్పడే సవాలు దేనినయినా ఎదుర్కొని నిలబడగలైతికబలం తనకు ఉన్నదన్న ధైర్యం వహించగలడు.

శాంతియుత మార్గాల ద్వారా పనులు జరుపుకోవడం పట్ల భారత దేశానికి అచంచల మయిన

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

26-5-1963 ఆదివారమునుంచి 1-6-1963 శనివారము వరకు

గ్రహగతి: మీనములో గురుడు- మేషములో బుధ-శుక్రులు వృషభములో రవి-మిథునములో రాహువు--సింహములో కుజుడు ధనుస్సులో కేతువు-మిథున, కర్కటక, సింహ, కన్యలలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని-భరణి-కృత్తిక 1 పాదము

ఈ వారము లాభముతో ప్రారంభించి ధన ప్రాప్తితో అంతమవుతుంది, సౌఖ్యప్రదమైన కాలము, ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని కలహము, వైకల్యము, వైరము, దుఃఖము, భీతి, నిర్బంధ పరిస్థితి సంప్రాప్తమవుతవి. 26, 1 తేదీలు మంచివి. అశ్విని-మిత్రజన సల్లాపము, 29 ఇష్టమిత్రి గోష్ఠి కలసివచ్చిన పని చెడుట. భరణి-వంచకులైన మిత్రులవల్ల మోసము, 20 బంధుదర్శనము పుణ్య కార్యాచరణ 30 ఇష్టమిత్రి గోష్ఠి ఇతరుల వలన శ్రమ. కృత్తిక-ఆత్మబంధు వైషమ్యము, 30 ఇష్టమిత్ర గోష్ఠి చోర భీతి.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. ఐశ్వర్యము ఎడతెగకుండా ఉంటుంది, కాని కలహము, శత్రు భీతి, కుటుంబపీడ, హాని, స్థాన చలనము, అనారోగ్యము సంప్రాప్తమవుతవి. 26,27.29 తేదీలు మంచివి. రోహిణి-రాజకీయ వ్యవహార భీతి, 26 ఇష్టమిత్ర గోష్ఠి ధన వ్యయము. 30 బంధు దర్శనము సీటికి సంబంధించిన వస్తులాభము. 31 ఇష్టమిత్రగోష్ఠి ప్రియ వస్త్రధారణ. మృగశిర-రాజకీయ వ్యవహారాటకము. 26 బంధుదర్శనము ధనసిక్కచ్చి. 31 బంధుదర్శనము జ్యోతిష విద్యాప్రసంగము. ఇష్ట మిత్ర గోష్ఠి శయ్యాభోగము.

మిథునం:

మృగశిర 3.4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సంతోషము ఇనుమడించి యుంటుంది, కాని భీతి ఇనుమడించి యుంటుంది. విడువని వ్యయము, ధన నష్టము, దుఃఖము సంప్రాప్తమవుతవి. 29, 30, 31 తేదీలు మంచివి. ఆర్ద్ర, మిత్రజనవశ కార్యానుకూల్యము, 27 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటకము. 31 బంధుదర్శనము, ధన లాభము 1 ఇష్టమిత్రిగోష్ఠి కేళివిలాసము. పునర్వసు-ఆకస్మిక రాజ సన్మానము, 27 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ 1 బంధు దర్శనము,మతిమరపు ఇష్టమిత్రి గోష్ఠి కేళీలోలత్వము.

కర్కటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు, సంతాన శ్రేయస్సు ఒనగూడుతుంది. ఆరోగ్యము బాగుంటుంది. కాని హాని, అవమానము, విడువని వ్యయము, దండగలు సంప్రాప్తమవుతవి. 1 వ తేదీ మంచిది. పుష్యమి-వ్యాపారానిఉద్యోగమూలక ధనలాభము. 28 ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ 1 బంధుదర్శనము ధనలాభము. ఆశ్లేష-సంగీత సాహిత్య సరససల్లాపములయందు ఆసక్తి. 28 బంధు దర్శనము అమితాహార భక్షణము.

సింహం:

మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది, లాభప్రదమైన కాలము. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. కార్యములు జయప్రదముగా నెరవేరుతవి. స్త్రీ లాభము సమకూరుతుంది. కాని కార్య విఘ్నములు, హాని, క్లేశము. ఖేదము సంప్రాప్తమవుతవి. మఖ-స్వప్రజ్ఞా కార్యాలోచనము. 29 ఇష్ట మిత్ర గోష్ఠి బద్ధకము. పుబ్బ-అకారణ శత్రుత్వము. 29 బంధుదర్శనము భోజనము వల్ల నీరసము. 30 ఇష్టమిత్రి గోష్ఠి విచిత్రవస్తు సందర్శనము. ఉత్తర-కించిత్ధనలాభము. 30 ఇష్టమిత్ర గోష్ఠి మంద వ్యవహారములు.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు.
హస్త, చిత్త, 1,2 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. ఆరోగ్యము మంచిగా ఉంటుంది. కాని విరోధము, భీతి, హాని, పీడ, దరిద్రదశ, సంతాపము సంప్రాప్తమవుతవి. 26 వ తేదీ మంచిది. హస్త-ప్రాణమిత్ర వైషమ్యము, 26 ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తు ప్రాప్తి. 30 బంధు దర్శనము మృదుమధుర పదార్థ భక్షణము. 31 ఇష్టమిత్రగోష్ఠి నిర్మలమనస్సు. చిత్త-క్రయవిక్రయ మూలక ధన లాభము. 26 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన 31 బంధు దర్శనము వర్తకజన స్నేహము. ఇష్టమిత్రగోష్ఠి యత్నకృత కార్య సాఫల్యము.

తుల:

చిత్త 3.4 పాదములు, స్వాతి,
విశాఖ 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. సౌఖ్యము ఎడతెగకుండా ఉంటుంది. కాని ద్విగుణీకృత అనారోగ్యము, దుఃఖము, క్లేశము, వ్యసనము, సంతాపము సంప్రాప్తమవుతవి. 26, 27, 28 తేదీలు మంచివి. స్వాతి-రాజకీయ వ్యవహార జయము. 27 ఇష్టమిత్ర గోష్ఠి అన్యసహాయాపేక్ష 31 బంధు దర్శనము నాటకములు సినిమాలు చూచుట, 1 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్తు ధారణ. విశాఖ-రాజకీయ వ్యవహార జయము. 27 బంధు దర్శనము ధన లాభము. 1 బంధుదర్శనము అన్యస్థల నివాసము. ఇష్టమిత్రి గోష్ఠి స్వేచ్ఛా విహారము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము.
అనూరాధ, జ్యేష్ఠ

ఈ వారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంపద ద్విగుణీకృతముగా ఉంటుంది. అభరణ ప్రాప్తి యుండగలదు. కాని అపరాధము, ధననష్టము, అనారోగ్యము, క్లేశము సంప్రాప్తమవుతవి. 29, 30, 31 తేదీలు మంచివి. అనూరాధ-యత్నీకృత కార్య సాధనము, 28 ఇష్టమిత్రి గోష్ఠి శయ్యాభోగము 1 బంధు దర్శనము మానసోల్లాసము. జ్యేష్ఠ-స్వాధికారాభివృద్ధి, 28 బంధు దర్శనము అప్రియ వార్తా శ్రవణము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ
ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము లాభముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. కాని ఇనుమడించిన వ్యయము, దరిద్రదశ, హాని, ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి. 26, 1 తేదీలు మంచివి. మూల-ప్రయత్నముతో కార్యసాధనము, 29 ఇష్టమిత్రగోష్ఠి మరోవైకల్యము. పూర్వాషాఢ-ఆకస్మిక ధన వ్యయము, 29 బంధుదర్శనము చంచల మనస్సు. 30 ఇష్టమిత్ర గోష్ఠి చపలత్వము. ఉత్తరాషాఢ-విచిత్ర వస్తులాభము, 30 ఇష్ట మిత్రగోష్ఠి కఠిన సంభాషణ.

మకరం:

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు.
శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. సుఖప్రదమైనకాలము. శుభము ఇనుమడించి యుంటుంది. కాని క్లేశము చిత్త చాంచల్యము, ద్విగుణీకృతమైన ఆపద, భీతి సంప్రాప్తమవుతవి. 26, 27, 28 తేదీలు మంచివి, శ్రవణం-యత్నీకృత కార్యాలస్యము, 28 ఇష్టమిత్రిగోష్ఠి ఘనకార్య ప్రయత్నము. 30 బంధు దర్శనము సత్కథా శ్రవణము 31ఇష్టమిత్రిగోష్ఠి శయ్యాభోగము. ధనిష్ఠ-ధనవిషయమై ప్రయత్నము. 26 బంధు దర్శనము ధన విషయమై ప్రయత్నము 31 బంధు దర్శనము క్రయ విక్రయ పుణ్యము. ఇష్టమిత్రి గోష్ఠి స్త్రీ సల్లాపము.

కుంభం:

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం
పూర్వాభాద్ర 1,2,3 పాదములు

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. సౌఖ్యము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని హాని, విడువని వ్యయము, శోకము, కలహము, లోకుల దృష్టిలో తేలికతనము సంప్రాప్తమవుతవి. 26, 1 తేదీలు తప్ప తక్కిన అన్ని రోజులూ మంచివే. శతభిషం-నూతన వ్యాపార ప్రయత్నము, 27 ఇష్టమిత్రిగోష్ఠి సామాన్య కార్యాచరణము. 31 బంధు దర్శనము ధన లాభము 1 ఇష్టమిత్ర గోష్ఠి విశేష క్రీడాసక్తి. పూర్వాభాద్ర-యత్న కార్యదీక్ష. 27 బంధు దర్శనము ధనలాభము. 1 బంధు దర్శనము సంగీత సరససల్లాపములు, ఇష్టమిత్రి గోష్ఠి స్త్రీ సౌఖ్యము.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము.
ఉత్తరాభాద్ర, రేవతి.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. అదృష్టము కలసివస్తుంది. లాభము త్రిగుణీకృతముగా ఉంటుంది. కాని కలహము త్రిప్పట సంప్రాప్తమవుతవి. 29, 30, 31, 1 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-మిత్రి జన సహవాసము. 29 ఇష్టమిత్రిగోష్ఠి మధుర పదార్థ భక్షణము. 1 బంధు దర్శనము ధన లాభము. రేవతి-నూతన కార్య నిర్మాణము, 28 బంధు దర్శనము వ్యర్థముగా తిరుగుట.

బాల విహార్

"ఎంతచెట్టుకు అంతగాలి"

తమ్ముళ్ళూ, చెల్లాయిలూ,

యుద్ధం అన్నమాటచెవితే మనలో అందరికీ భయమే. అంత వరకూ ఆనందంతో కులాసాగా వున్నవాళ్ళం, ఆ ఒక్కమాట వినగానే ఆందోళన చెందుతాం. రెండు దేశాలమధ్య యుద్ధంజరిగితే, బోలెడంత నష్టం వస్తుంది. రెండు దేశాలకు చెందిన సైనికులూ చాలా మంది చనిపోతారు. దేశమంతటా భీభత్సం విలయతాండవం చేస్తుంది. యుద్ధంచేస్తున్న సైనికులకు సహాయం చెయ్యాలనే వారిలోకూడా చాలా మంది ప్రజలు మరణిస్తారు. మరికొందరికి గాయాలు తగులుతాయి. దేశంలో యుద్ధం సందర్భాన్ని వినియోగించుకొని, వర్తకులు ధరలను విపరీతంగా పెంచుతారు. ప్రభుత్వాలలో కూడా అయోమయ పరిస్థితి ఏర్పడుతుంది. ఒకవైపు యుద్ధం జరుగుతుంటే, వేరొకవైపు ప్రజానీకమంతా గుప్పిట్లో ప్రాణాలు పెట్టుకొని కూర్చొని వుంటుంది. "శత్రుసేనలు ఎప్పుడొస్తాయో" అని భయపడుతూ వుంటారు. యుద్ధరంగంలోనే కాక, దేశమంతటా ఏవైపు చూచినా కల్లోలమే కనుపిస్తుంది. ఎవరిని పలకరించినా భయభ్రాంతులే ధ్వనిస్తాయి.

అసలు యీయుద్ధాలు ఎందుకు జరుగుతాయి?— ప్రపంచంలో ప్రతిదేశం స్వతంత్రంగా వుండాలని కోరుకుంటుంది. అసలు-స్వతంత్రముగా వుండటమంటే-మన విధానాలు మనం రూపొందించుకొని మనమేలు మనం చూసుకొంటూ ఎవరి జెదిరింపులకు లొంగకుండా మన పాలనం సాగించుకోడం-అంతేగా! స్వాతంత్ర్యంసంపాదించుకోవటంవలన చాలా ప్రయోజనాలు వున్నాయి. మనకు కావలసిన అవసరాలుఏమిటో మనకే బాగాతెలుస్తాయి. వాటన్నింటిని మనమే సాధించుకొన గలుగుతున్నామన్న తృప్తి ఉంటుంది. స్వాతంత్ర్యం వున్నపుడే ఆతృప్తి ఉంటుంది. దేశంలో ప్రజలుఎలాంటి లోట్లులేకుండా జీవించగలుగడానికి యీతృప్తి ఒక ముఖ్యసాధనము. ఒకదేశం, మరొక దేశంపై దండయాత్ర జరపటమంటే, ఆ రెండవ దేశంయొక్క స్వాతంత్ర్యాన్ని బలాత్కారంగా కాజేయడమే. ఆవిధంగా యీనాడు ప్రపంచంలోని కొన్నిదేశాలు ఇతర దేశాలతో పోరాడి, తమ రాజ్యాన్ని విస్తరించుకొనటానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈవిధంగా రాజ్యకాంక్షతో ఇతర దేశాలను "కబళించటానికి ప్రయత్నిస్తున్న దేశాలలో మన పొరుగునేఉన్న చైనా కూడా ఒకటి"యని మనందరికీ తెలుసు. గత ఆరు, ఏడు మాసాలుగా జరుగుతున్న సంఘటనలు కూడా ఇదేవిషయాన్ని మరొక మారు స్పష్టపరిశాయి.

పోయిన సంవత్సరం సెప్టెంబరు నెలలో చైనా మనదేశం మీద దండయాత్ర జరిపింది. మన ధన, మాన, ప్రాణాలతోబాటు మన దేశ స్వాతంత్ర్యాన్నికూడా కలగించి మనలనందరినీ బానిసలుగా చేసికోవాలని చైనా కాంక్ష. అందుకోసం యీమారాక్రమణ జరిపిన చైనా, మన భూభాగంలో చాలా వరకు ఆక్రమించుకొన్నది. ఆ భూభాగాన్నంతా ఖాళీ చేయించేందుకు రెండు దేశాల మధ్య శాంతి, సౌఖ్యాలు నెలకొల్పేందుకు మన నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

దేశ స్వాతంత్ర్యాన్ని, చైనా రాక్షసుల చేతుల్లోకి పోకుండా కాపాడుకొనేందుకు మనదేశంలో అన్నివర్గాలకు, కులాలకు, మతాలకు చెందినవారంతా ముందుకు వచ్చారు. చాలామంది వందలు, వేలరూపాయిలను దేశరక్షణ నిధి నిమిత్తం ఇచ్చారు. కొందరుబంగారాన్ని, మనఇళ్ళలో నిత్యం చూస్తుండే నగలను ఇచ్చేశారు. మరికొందరు తమ దేవాలయంచి రత్నాన్ని దానంగా ఇచ్చారు. ఈ విధంగా అందరూ తమకు చేతనయినంత శక్తి వున్నంతవరకు సహాయం చేస్తూనేవున్నారు.

దేశరక్షణ కృషిలో పెద్దవారితోబాటు బాలలకు కూడా అత్యంత ప్రధానమైన పాత్ర వున్నది ఈనాడు బాధ్యతలున్నా. అవి కనుపించక పోవచ్చును. రోజులు గడుస్తున్నకొద్దీ బాలలు కూడా క్రమేణా పౌరులవుతూ, ఒక్కొక్క బాధ్యత మీద వేసికోవలసివుంది. వాటిలో దేశరక్షణ బాధ్యతకూడా ఒకటి.

"మనం పిల్లలం. దేశాన్ని ఎలా సంరక్షించగలం?-అలాంటి పెద్ద పనులు చేయటానికి మన పెద వాళ్ళున్నారులే" అని మనలో చాలామంది అనుకొంటూ వుంటారు. కాని, ఆభావం సరియైనదిగాదు.

"ఎంతచెట్టుకు అంతగాలి" మన తెలుగు సామెత ఒకటివుంది. ఆ సామెత ప్రకారం పెద్దవాళ్ళకు పెద్ద పెద్ద బాధ్యతలు; చిన్న పిల్లలకు చిన్న చిన్న పనులు వుంటాయి.

తమ్ముళ్ళంతాతీరికసమయాల్లో-ఇంటింటా తిరిగి మన సేవలకు అవసరమైన బట్టలు, మాగజైన్లు వసూలు చేయవచ్చును. ఇంకా, చేసే ఓపికా, ధైర్యమూ వుంటే చిన్నహుండీ పెట్టుకొని, డబ్బు వసూలుచేసి, ఆహుండీని ఏపెద్ద వ్యక్తి వద్దనో తెరిచి, వసూలయిన డబ్బును రక్షణనిధికి సమర్పించవచ్చును. దేశంలో ఆత్యయిక పరిస్థితి వున్నంతకాలమయినా-చిరుతిళ్లు మానివేయవచ్చును. వాటికి ఖర్చుచేసే డబ్బును దేశరక్షణనిధికి ఇస్తే దేశమాంత ఎంతగానో సంతోషిస్తుంది.

చెల్లాయిలుకూడా తీరిక సమయాలను వృథాచేసికోకూడదు మనఇళ్ళలోసహజంగా పెద్దవాళ్లు మన సేవలకు పంపేందుకుగానూ వూలుదుస్తులు అల్లుతూ వుంటారు. చెల్లాయిలంతా ఆ అల్లకం పనులలో సాయం చేయవచ్చును. అందువల్ల రెండుప్రయోజనాలు వున్నాయి. చిన్నతనం నుంచే అల్లకంపనుల మున్నగు చేతి వృత్తుల్లో నేర్పు సంపాదించవచ్చును. వేరొకవైపు దేశరక్షణకు సహాయమూ చేయవచ్చును.

మనం పంపే వస్తువులను, మన సైనికులు ఎంతో కృతజ్ఞతతో స్వీకరిస్తుంటారు. పంపుతున్న మనం ఎవరమో వాళ్ళకు తెలియకపోయినా దుర్గమమైన స్థలాల్లో తమవారందరికీ దూరమై దేశరక్షణకు నిలిచిన మన సైనికుల మనస్సుల్లో ఎంత తృప్తిగా ఉంటుందో ఆహామనం ఇక్కడ సరిహద్దులలో ఇబ్బంది పడుతూంటే, మన దేశస్తులు మన మీద శ్రద్ధతో ఇవన్నీ పంపారు" అని వారంతా ఎంతో సంతోషిస్తారు.

అన్నయ్య-

శోణగిరివాస

రమణా!

శ్రీమతి

సూరి నాగమ్మ

పత్రమో పుష్పమో లేక ఫలమొ
జలమొ
తనకుఁ గలదానితో సాధుజనులకొసఁగి
భక్తితో సేవ లొనరింప వచ్చు సుఖము
సాధు సేవకు ఘనినేది సాటి రమణ ॥

నీ దాసుల మిత్రత్వము
నీ దాసున నిలిచియు ట నీకథ లెపుడున్
మోదముతో వినుచుండుట
సాదరముగ నా కొసఁగు సౌఖ్యవె
రమణా ॥

అరుణ బదలబైసు
స్థిరమై యత్యంత శాంతిఁ జెలు
వొందెడి నీ
కరుణా కటాక్షమాలిక
సురమున ధరియింతు నొసఁగు
మోగురు రమణా ॥

అతివిశాలమైన యాత్మచిరంబరం
బదు శాంతిరేఖ అలమికొనఁగ
పూర్ణసోముఖ గిరిబొలుపొందు నీచిదా
నందమూర్తి జూపు నాకు రమణ ॥

కనుమూసినఁ గనుదెలంచిన
ఘనమగు నీ తేజ మెదను గనఁ
గోరెద నో
యనఘా శక్తి నొసఁగవె
తనుమనముల గునత లుడిపి దయతో
రమణా ॥

జారకు వధియించిన గతి
ఘోరాహంకారదనుజుఁ గూల్చెద
వనుచున్
జేరి శరణంటి మార్తులఁ
గారుణ్యముతోడఁ గావఁ గదవే
రమణా ॥

నీవేతప్ప నితఃపర
మేవేళలయందుఁ దలఁప కెంతయు
భక్తిన్
భావంబున నేవింతెద
వైవల్యము లోన నీవు గలిగిన
రమణా ॥

కరుణా ప్రసాదమున, న
న్నరసినచోఁ బటిమ గలిగి యతిశీఘ్రి
మునన్
స్థిరదృష్టి హృదయ పీఠిన్
గర మరుదగు నీపదంబు
గదుటకు రమణా ॥

చుట్టలబుగ్గాని స్థిరదృష్టి హృద్య
యాబ్జ
కర్ణికాంతరమునఁ గ్రాలుచున్న
చిన్మయప్రకాశు శ్రీగురూత్తము
నిన్నుఁ
గాంచి గాంతు శాంతిఘనత రమణ ॥

శారదనీరద కాంతిన్
మీఱెడు నీదివ్యతేజ మెదఁ గను టెట్లో
పిరక వైకొను వాసన
లేరితిన్ విడుచు మార్గ మెఱుఁగను
రమణా ॥

ఆశ యనెడు కప్పు లంతకుఁ తక్కు
పెచ్చి
వాని వన్నె చెడఁగ వనట దోచె
గాసిఁ జెందె మనసు, గన దాత్మ
విజ్ఞాన
మిళ; మఱుఁగు విడుట యెట్లొ
రమణ ॥

కలలం బోలిన యిహసుఖ
ములపై పేరాస యత్నములఁ జేసి
తుదిన్
ఫల మడక విలపించును
గలఁడ్రక్ నుదిసుఖము నెదుఁ
గాంచుదు రమణా ॥

ఘోరవిషయాగ్నికీలలు
గారి పుగఁ దాళలేక గరుణాకర నిన్
జేరి శరణంటి; సత్కృప
వారింపవె విషయవహ్ని వరదా
రమణ ॥

క్రూరులు నిర్దయ చోరులు
గాఱియ వెట్టుగఁ జొచ్చి గనువార
లదే
"శ్రీరమణా" హృన్నికట
ద్వారంబున నిలిచి కావఁ దగ వగు
రమణా ॥

గుమ్ముగ గర్జిల్లుచుఁ బైఁ
గ్రమ్ముకొనెన్ విషయవాయు ఘన
ములు చుట్టున్
నెమ్మదిని నడుపఁజాలన్
రమ్మా నమఁ గావ లోకరక్షక
రమణా ॥

ఆటపడవ నీట నటు పోవ విడిచితి
నులికి చూడ నదియు నుదధి యయ్యె
కర్ణధారి లేఁడు కలుగదు చుక్కాని
త్రాడు గట్టి యీడ్చు దరికి రమణ ॥

భవమహార్ణవమునఁ బడి కొట్టుకొను
నౌక
దరికిఁ జేరు మార్గ మరయలేక
పాహి పాహి యన్నఁ బలుమారు
మాయన్న
చెవిని జొనుప, వేని నేతు రమణ ॥

(ఇంకావుంది)



చిలి దేశానికి బ్రిటన్‌లో నిర్మింపబడుతున్న అణునిర్వాపక శకటం. ఇది గంటకు 60 మైళ్లవేగంతో వెళ్లగలదు.

నిర్మాతలకు:

అక్షయమైన జీవితంలోంచి ఎన్నో కథాఘట్టాలు సృష్టించుకోవచ్చు

మాక్సింగోర్కి ఒకమాటు అన్నారు- "డాన్‌క్విక్సోట్లు, డాన్‌జువాన్లు, కెరెనీనాలు, ఒథెల్లోలు, ఒబెజిన్‌లూ మనమధ్యనే ఉన్నారు. మహాకవులు ఈ మనుషులను చూచి, కళ్లున్నా చూడకుండా వుంటున్న మనకు వాళ్లు శాశ్వతంగా మన కళ్లముందు ఉండేటట్టు చేశారు"అని. ఇదొక నవాలోకనం. చిత్రనిర్మాతకూడా జీవితాన్ని వెయ్యి కళ్లతో కనిపెట్టి, మనమధ్య నున్న వ్యక్తులలోని మంచిచెడులను, మన జీవితాన్ని మనకు అర్థమయ్యేటట్టు చూపగలగాలి. మానవ స్వభావ పరిశీలన దీనికవసరం. చాలా మంది అనుగుతూ ఉంటారు. "మీరు కొత్త చిత్రాలను ఎట్లా నిర్మించబోతున్నారు? వాటి ప్రత్యేకత ఏమిటి?"అని దీనికి సమాధానం చెప్పటం తేలికకాదు. మొట్టమొదలు వస్తువు ఆసక్తి దాయకమైనదిగా ఉండాలి. రెండవది దానికి ఉపదేశాత్మకమైన విలువ ఉండాలి. ఆరుగురున్నవి, ఐరిగినవి ఉద్విగ్నంగా చెబుతే సరి పోదు? దేనికి చెప్పినట్టు అన్న ప్రశ్నకు సంతృప్తికరమైనసమాధానం మనకు లభ్యం కావాలి.

శైలి సరళంగా! ప్రసన్నంగా ఉండాలి. సంభ్రమాశ్చర్యాలను సృష్టించటానికని కృత్రిమంగా మెరుగులు వెయ్యకూడదు. సమకాలీన జీవితవాహినికి వస్తువు దూరమై ఉండకూడదు.

మంచిచిత్రాలు, చెడ్డచిత్రాలు అన్న విభాగాలు రెండేరెండు. అవి కవితామయమై ఉండనివ్వండి; మేధాజనితాలై ఉండనివ్వండి. సాంఘిక జీవితాన్ని ఎంతవరకు ప్రభావితం చెయ్యగలుగుతున్నాయి? వాటివల్ల ఎటువంటి భావోన్నత్యం కలుగుతున్నదన్న ప్రశ్నను వేసుకొనాలే ఏవి మంచి చిత్రాలో, ఏవి చెడో మనకుకు సూటిగా తాకుతుంది.

పాశ్చాత్య చలనచిత్రకారులు కొత్తకథల కోసం, ఎత్తుగడలకోసం అర్రులు చస్తున్నారని అంటారు. ప్రతిభీ నాటకీయంగా, అపురూపంగా ఉండాలని తరకలు వేస్తున్నారు. అటువంటి చిత్రాలు ఒక్క చలనచిత్ర నిర్మాతలకు ఉపకారులవుతే కావచ్చును కాని వాటివల్ల చూచేవారికి కలిగే మేలు పూజ్యమనే అనుకోవచ్చు. జటిల ప్రక్రియలు,రెమేరాటిక్కులు-ఇవేనా వెలుగిచ్చేవి?

చెప్పదలచుకున్న విషయంపట్ల ఒక అవగాహన, ఆలోచన లేనప్పుడు-ఏమీ లేనిదాన్ని గొప్పగా చూపటం ఎట్లాగని దేవులాట మొదలవుతుంది. జీవితాసుఖవానికి దూరమైనప్పుడే ఈ విషాద పరిస్థితి కళాకారులకు ఎదురవుతుంటుంది. ప్రజలకోసమని చిత్ర నిర్మాణాన్ని చేపట్టినప్పుడు అక్షయమైన జీవితంలోనుంచి ఎన్నో కథాఘట్టాలను సృష్టించుకోవచ్చు. మంచి విషయాన్ని మనస్సుకు పట్టేట్టు సరళంగా వెండితెరమీద చూపటానికి ప్రయత్నిస్తూ, ఉదాత్త విషయాన్ని చెప్పాలనుకుంటే నిత్యజీవితంలోనుంచి ప్రయోజనాత్మకమైన కథలను, పాత్రలను కట్టకట్టి చూపవచ్చు. ఎండుటాకు కదలికలో హేమంతపు రాకను ధ్వనింపచెయ్యవచ్చు. చిరుమొగ్గ, నవశిశువు, హిమశిఖరం, నూనెదీపం, కొత్తఇల్లు, పెరిగిన వేతనం, ప్రతిదానిని తెరుగా ఒక పెద్దగాథ పురివిప్పుకుంటూనే ఉంటుంది. మెట్లుకట్టేటప్పుడూ, చిత్రం తీసేటప్పుడూ- ధ్యేయం ఏమిటో-అని దృష్టిలో ఉండాలి.

కళాకారుడు నేటి జీవిత సమస్యలనే దృష్టిలో ఉంచుకొని తన సంపదను కొనసాగిస్తూ ఉన్నాడంటే గతకాలపు వస్తువును స్వీకరించడని అర్థం కాదు. పద్దెనిమిదో శతాబ్దపు ఘటనలను చిత్రీకరిస్తూనే మనకాలపు జీవిత పరిస్థితులను వ్యాఖ్యానించుకోవచ్చు, వ్యక్తం చెయ్యవచ్చు.

మన తరానికి చెందని వస్తువును తీసుకొని వెండి తెరమీదికి దానిని ఎక్కించేటప్పుడు కళాకారుడికి మంచి వివేచన ఉండాలి. ముఖ్యంగా సమకాలీన జీవితము సుగ్రాహ్యమై ఉన్నప్పుడే గతకాలపు సమటనలను ఈ తరపువారి మనస్సుమీద అతి భాగా అచ్చపడేటట్టు చెప్పగలుగుతాము. "మీగడపముందు" అన్న చిత్రంలో ముఖ్యంగా నేను ఈ ప్రక్రియనే అనుసరించాను. ఈ కథాఘటనలు రెండు దశాబ్దాలనాటివి. ఫాసిస్టు సేనలు సోవియట్ ముఖ్య నగరాన్ని చుట్టముట్టిన రోజులవి. దేశమే ఒక అగ్ని పరీక్షకు గురి యవుతున్న పరిస్థితి అది.

రెండో ప్రపంచయుద్ధ విశేషాలను ఆ ఘటనలను ఇప్పటికీ చక్కగా చిత్రించ వీలున్నది. ముఖ్యంగా ఈ నాటి ప్రపంచ పరిస్థితులదృష్ట్యా ఈ వస్తువుకు మహత్తర ప్రాముఖ్యమున్నదని కూడా చెప్పుకోవచ్చు. ఈనాడు మనం స్వేచ్ఛగా, సుఖంగా జీవించటానికి ఆనాడు తమ జీవితం కృషితో సోపానాలను నిర్మించిపెట్టిన వారిని ఆత్యాగధనులను మనంఎట్లామరువగలుగుతాము? మానవాళి ఉజ్జ్వలభవితవ్యం కోసమే అనేకులు ఆ మహా యుద్ధంలో అద్భుతపాత్రను నిర్వహించారు. సోవియట్ ఫిల్మ్స్ "సైనికుడి వీరగాథ" "నవశిశువుకోసం శాంతి" "ఇవాన్ కాల్యా" అన్నవి; ఫ్రెంచి చలనచిత్రాలు "యల్ ఎ క్లోజ్," "కపో;" 1943 నాటి "దీర్ఘరాత్రి," "ఓపెన్ సిటీ-రోమ్" అన్న ఇటాలియన్ చిత్రాలు శాంతికి మమహత్తరమైన కానుకలని నా దృఢ విశ్వాసం. మనిషిలో సాహసాన్నీ, శౌర్యధైర్యాలను ప్రదీప్తంచేసే ఈ యదార్థ ఘట్టాలకంటే గొప్ప గొప్ప కథావస్తువులు ఎక్కడ లభిస్తాయి? అన్యాయాన్ని దౌష్ట్యాన్ని, వినాశాన్ని ఎదిరించి నిలవగలగటానికి మనలను ఉత్తేజపరచే కథావస్తువులు ఈనాడు మనకు అనావశ్యకాలు కానేకాదు. ఉన్నతశ్రేణి-కరుణామయమైన జీవితం ఒక్కటేకాదు; అది మానవతకు ఏ పట్టుకోనూ దూరం కాదు. స్క్రీన్‌ప్లే తయారు చేసుకొనేటప్పుడు భావాలు బలంగా వ్యక్తమవుతున్నాయా లేదా? పాత్రల నడకఘటనలకు తగ్గట్టుగా ఉటున్నదా లేదా? అదే చిత్రానికి దూరంగా ఉటున్నదా లేదా? అన్న అంశాలు ప్రధానంగా పరిగణనకు వస్తాయి. కథను విశ్లేషించుకొని, దానిని వెండితెరమీద పదునుగా, సమయస్ఫూర్తి దెబ్బతినకుండా ప్రదర్శించాలి. భావప్రస్తరణ, విస్తరణ బలంగా ఉండాలి. జీవితాన్ని కన్ను విప్పకి చూచినట్టయితే కొదువలేని తత్వైవిధ్య వ్యక్తులలో కనిపిస్తుంది.

నాసిలీబర్గ్మన్‌స్కీ-

పిలుపు

అడుగువేయ్-ముందడుగువేయ్-

అహర్నిశలు కష్టించి
సాధించిన స్వాతంత్ర్యం
బలిగొనగా-చైనా
తలచెనుగా

భగీరథీ ప్రయత్నాలు
పన్నిరట కుతంత్రాలు
పగవారిని తరుముటకై

పరుగిడు మా!
ముందడుగిడుమా!

నిదురపోక
నిలచిపోక
సమయమిదే
కపటమిదే-

కుటిల పరులు కల్పించిన
జటిలమైన సమస్యల
తటాలుమని తీర్చగా
హుటాహుటిగ జేరిరట
కఠోరమౌ నిర్ణయాల
పటుతరముగ జేసిరట-

గోరుచుట్టుపై రోకటిపోటన పాలిమేర
ఘోష వినలేదా-
ఆకలిగొన్న కొదమసింహముల ఆక్రందన
వలచినలేదా-
కరభ కరభయని రాక్షసరూపముతో
ప్రచండబుగా చనలేదా
సమర రంగమున కురుకుభయంకర
యోధునిగాథలు కనలేదా.

—కోగంటి గోపాలకృష్ణ

వివాహములకు నూతన స్టాక్

బనారస్ చీరెలు, ఫ్యాన్సీ దుస్తులు, బుమ్‌షర్టింగ్,

నాణ్యమైన వస్త్రము- సరసమైన ధరలు

హన్సరాజ్ మంగీలాల్

క్లాత్ మర్చంట్

A. A. పత్తర్‌గట్టి. ఫోన్: 49671, హైదరాబాద్

జగత్ప్రఖ్యాతినందిన

శతమూలికాదిలేహ్యము

లోహాభ్రకసిందూరము 40 రోజులకు, రు/20-

మేహపొడ, సుఖవ్యాధులచే కలుగు బగ్గె మచ్చలు మాన్పి రక్తము శుభ్రపరచి,బలము, నరములపటుత్వము, పుష్టి కలిగించును. స్త్రీలబుతు బాధలు,నెప్పి నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.

శాస్త్రీయమైన ఆయుర్వేదౌషధములు లభించును

శ్రీ భుజంగరాయ వైద్యశాల

తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరిజిల్లా

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం
ఆదివారము 26-5-1963 హైదరాబాదు

భారతీయ జీవనవిధానం

ఎస్. గోవింద్

చైనా-ఇండియా తగాదా భారతీయ జీవన విధానానికి, చైనా ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న పోరాటము అని ప్రధానమంత్రి చెప్పారు. ఒక్కమన సరిహద్దులకు మాత్రమేగాదు చైనా సవాలు వున్నది. భారతీయ జీవన విధానానికి చిహ్నాలైన కొన్ని ప్రాతిపదిక విలువలకు సవాలుంది.

చైనావిధానాలు, చైనాసంస్థలు చైనావారి జీవనవిధానం, భారత విధానాలు, భారతసంస్థలు, భారతీయ జీవన విధానానికి విరుద్ధమైనవని, భారత సరిహద్దుపైన చైనా దురాక్రమణ విస్పష్టంచేసింది.

మన శాసనసభను ఉదాహరణగా తీసుకుందాము.

ఈదేశంలో న్యాయనిబంధనలను యేర్పాటుచేసే ఉన్నత సభ భారతీయ పార్లమెంటు రాజ్యాంగ చట్టం. లిఖితపూర్వకమైన రాజ్యాంగం పరిమితులిలిఖోవల్ పీఠస్థుల ఎన్నికగా అధికారాలు చార్జీలు మొదలుకొని యివ్వబడ్డాయి.

ఎస్. గోవింద్

చైనాలో న్యాయనిబంధనలను యేర్పాటుచేసే ఉన్నతసభ జాతీయ ప్రజా కాంగ్రెసు అయితే ఈసభ తన ఇష్టానుసారం కాకుండా ఎవరో యితరుల అభీష్టానికి తలవొగ్గి, శాసనాలు చేయడానికి మాత్రమే యేర్పాటైందనీ, 1957 లో కొనసాగిన సరిహద్దు ఉద్యమ సందర్భంలో వెలువడిన విమర్శలనుబట్టి తెలిసింది.

న్యాయస్థానాలు

చైనాలో న్యాయస్థానాలకు విడ్డూరమైన స్థానం యివ్వబడింది. ప్రభుత్వంలో ప్రతిస్థాయిలోను ప్రజా న్యాయస్థానాలు ప్రజా కాంగ్రెస్‌కు సరాసరి బాధ్యత వహిస్తాయి. ఏవోకొన్ని ప్రత్యేకమైన విషయాలలోతప్ప తనపైన ఉన్నత న్యాయస్థానాలకు అవి బాధ్యతవహించవు. ఈపరిస్థితులలో ఈన్యాయస్థానాలు వర్గవివాదాలకై రాజకీయ సంస్థగా దిగజారిపోయాయని వేరే చెప్పనవసరం లేదు.

భారతదేశంలో న్యాయస్థానాలు స్వతంత్రమైనవి. ధర్మం, న్యాయం పాటించటంతప్ప వాటికి ఎట్టి అవధులు లేవు. ప్రభుత్వంగానీ మరే సంస్థగానీ వాటి విధినిర్వహణలో ఏవిధంగాను కల్పించుకోవు.

చైనాలో ప్రజలు

భారతదేశంలో ప్రజలకు ప్రభుత్వంతో ప్రతిస్థాయిలోను సంబంధముంటుంది. చైనాలో పరిస్థితి యిందుకు పూర్తిగా వ్యతిరేకంగా వుంది. భారత రాజ్యాంగానికి ప్రాతిపదిక ప్రజలు. వయోజన ఓటు పద్ధతిన భారత పార్లమెంటు ఎన్నుకోబడుతుంది. ఆ విధంగా ఎన్నుకోబడిన శాసనసభకు ప్రభుత్వం బాధ్యతవహిస్తుంది. భారత దేశంలో అమలులోవున్న ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రాముఖ్యమేమిటో యివన్నీ విస్పష్టంగా తెలుపుతాయి.

కమ్యూనిస్టు చైనాలోని పాలకులు గూడా "ప్రజలు"అన్న పదంపైన గొప్ప అభిమానాన్ని చూపుతారు. చైనా ప్రజారిపబ్లిక్‌లో చైనా ప్రజల-రాజకీయ సంప్రదింపులసభ, కేంద్ర ప్రజాప్రభుత్వం, ప్రజల పోక్యుయేటర్ జనరల్స్ ఆఫీసు, ప్రజా సుప్రీంకోర్టు, ప్రజా విముక్తిసైన్యం, చైనా ప్రజా విశ్వవిద్యాలయం, ప్రపంచ శాంతికి చైనాప్రజల సంఘం, చైనా ప్రజల విదేశ వ్యవహారాల సంస్థ మొదలైనవి వున్నాయి. అయితే ఈసంస్థల కార్యకలాపాలలో ప్రజలు నోరుకదపటానికివీలుగారు.

పార్టీనాయకుడే విధానాలను నిర్ణయాలను చేస్తారు-ఈసత్యం ప్రపంచానికి తెలిసిందే, అయితే వీటిని ఎప్పుడూ "ప్రజల"కోరికగా వర్ణించటం జరుగుతుంది. చైనాలో ప్రభుత్వానికి అండగా వున్నది పోలీసులు, సైన్యమేను. ప్రజలకు స్థానమేలేదు.

భారత జీవన విధానాన్ని రక్షించటంలో మనం మన ప్రజాస్వామ్య సంస్థల కొరకేగాక మన సరిస్కృతి, మనజీవిత విలువల కొరకుగూడా పోరాడుతున్నాము.

మరో ఉదాహరణ తీసుకుందాము.

చైనాలో గృహ జీవితం, పార్టీ నాయకులు యేర్పాటుచేసే సిబంధనలచే నియమితమై వుంటుంది. చైనా కార్మికుడు తాను కోరినప్పుడు తన భార్యను, తల్లిదండ్రులను కలుసుకోటానికి వీలులేదు. అదేవిధంగా ఆదేశంలో పెండ్లి పేరెత్తితేనే కోపం కనిపిస్తుంది. పార్టీనుంచి ముందుగా సమ్మతం పొందిన తర్వాతనే వివాహం జరగాలి. చైనాలో మానవుని ఏకాంతతకు ఎట్టివిలువలేదు. మనోభిప్రాయాయకులు తమ యిష్టం వచ్చినప్పుడు సోదాచేసి, యిష్టమైన వాటిని స్వాధీనం చేసుకుంటారు. న్యాయనిబంధనల ప్రకారం అది సక్రమమై వుండనవసరంలేదు. నాగరికతగల దేశాలలోవలెనే ఇండియా గూడా మానవునిగృహం- అతని భవంతి, అతని జీవితం, వివాహం అతని వ్యక్తిగత సంబంధమైన విషయాలు. అతని యిష్టం వచ్చినట్లు అతడు ఆవిషయాలలో నడుచుకోవచ్చు.

మతం

చైనాలో మతం "చైత్ర"గా పరిగణించబడుతుంది. దాన్ని పూర్తిగా నిర్మూలించాలి. మతవిశ్వాసాలు, ఆచారాలు తత్సంబంధమైన కర్మకాండ మొదలైనవి "రైటిస్టుల భావాలుగా"గాను విప్లవాత్మక విధానానికి ప్రమాదకరమైనవిగాను పరిగణించబడుతాయి. భారతదేశంలో పరిస్థితి యిలావుండదు. అన్ని మతాలను సమానంగా చూడటం జరుగుతుంది.

ఇండియా, చైనాలో అల్పసంఖ్యాకులు

ఇండియాలో ప్రతివ్యక్తి తనకు యిష్టమైన మతాన్ని అనుసరించవచ్చు. అంతేగాక ప్రతియుతైక బృందం మతైక విషయాలకొరకు సంస్థలను ఏర్పాటుచేసి, నిర్వహించవచ్చును. ఆస్థిని అర్జించవచ్చును. ఆ ఆస్థిని న్యాయనిబంధనల ప్రకారం పాలించవచ్చును.

చైనాలో పరిస్థితి వేరుగావుంది. ఆదేశంలో అల్పసంఖ్యాకులను దయాదాక్షిణ్యాలు లేకుండా పూర్తిగా నిర్మూలించటం జరుగుతున్నది. వారుతమ ప్రత్యేక సంప్రదాయం, భాష, మతైక అలవాటులను నిలబెట్టుకోటానికి వీలైనంతగా ధైర్యంగా పోరాడుతున్నారు.

1950వరకు చైనాలో బౌద్ధమతస్తులు, కన్‌ఫ్యూషియనిస్టులు, ముసల్మానులు, క్రిస్టియనిస్టులుమొదలైనవారు వున్నారు. కమ్యూనిస్టులు అధికారంలోకి రాగానే మతసంబంధ వ్యవహారాలశాఖ నొకదాన్ని యేర్పాటుచేశారు. ఈ శాఖ గుర్తించనట్టి మతైక సంస్థ ప్రతిదీ, ఏదోఒక కారణంతో రద్దు చేయబడింది.

బౌద్ధ విహారాలవంటి మతైక సంస్థలు, వాటి ఆస్తిపాస్తులు, ఎట్టి పరిహారం యివ్వకుండానే స్వాధీనం చేసుకున్నారు. బౌద్ధమతానికి సంబంధించిన మాంక్సు, సన్స్‌ను పనిచేయటానికి నియమించారు. ఘతానికి సంబంధించిన సెలవురోజులను రద్దుచేశారు. దేవ ప్రార్థనకు అవకాశం కల్పించబడలేదు.

విదేశ విధానం

అంతర్జాతీయరంగంలో వేర్వేరు సమస్యల విషయంలో ఈరెండు దేశాలకు విరుద్ధ భావాలున్నాయని మనకు తెలుసు.

ప్రపంచంలో శాంతిని పెంపొందించటానికి కృషిచేయాలని భారత రాజ్యాంగంలో 51వ ఆర్టికల్‌లో సూచించబడింది. ఇది నామమాత్రంగా కాగితం మీద వ్రాయబడలేదు. క్రిందటి 15సం. లలోను భారతదేశం యిందుకై నమ్మకంతో కృషిచేసింది.

సోవియట్ యూనియన్ "ప్రజల ప్రజాస్వామ్యాలు"వీటితో చైనావారి స్నేహ సంబంధాలలోను, "ఇంపీరియలిజం" (సామ్రాజ్యవాదం) వ్యతిరేక పోరాటంలోను చైనారాజ్యాంగం విశ్వాసాన్ని ప్రదర్శిస్తుంది. ఇంపీరియల్" అన్న పదానికి చైనా తన స్వంత నిర్వచనాన్నిస్తుంది. ఈ విషయం యిటీవలగూడా విశదమైంది. చైనాచెప్పినదాన్ని కాదని ఎవరంటారో వారందరూ 'ఇంపీరియలిస్టు'లేను. తన దుష్టభావాలను కప్పిపుచ్చుకోటానికి చైనాకు బాగా ఉపయోగపడుతున్న పదం.

ఆవిధంగా భారతదేశం తనను పోగొట్టుకున్న భూభాగాన్ని తిరిగి పొందటానికేగాక, తన జీవన విధానాన్ని కాపాడుకోటానికి గూడా పోరాడుతున్నది. ఇక్కడ మానవునకు పూర్తిగా స్వేచ్ఛవుంది. అతడు తనకు యిష్టమైనట్లు తన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవచును.

కథానిక

మాతృదేశంకోసం...

రచన:- శ్రీ త్రిపురనేని సుబ్బారావు

ఒకప్పుడా ప్రాంతమంతా నిర్జనంగా ఉండేది. తుషారమేఘాలను చుంబించే మహోన్నత హిమాలయ శిఖరాలు, అగాధమైన లోయలు, లోయలను వొరుసుకుంటూ రొదలతో పరుగెత్తిపోయే హిమవాహినులు, ఆ ప్రవాహాలలో రాశిపోసిన వెండిముద్దల్లా, సోమరిగా తేలిపోతున్న మంచు పలకలు-పచ్చని పసిరికతో మైదానమంతా, గరుడుపచ్చలు ఆరబోసినట్లుగా ఉండేది. కొండలమీద ప్రారంభమయి, మైదానాన్ని కలుసుకొని, సుదూరాలలోకి సాగిపోయినచిత్తడి అడవుల్లో, చిత్రవర్ణాలతో భాసించే పుష్పాలు, గతస్మృతులను, వర్తమానంలో మేల్కొలుపుతూ కొండచరియలను రంగులతో మెరిపించి, మురిపించి, మంచుజల్లులకు తడిసి, నేలకు రాలిపోతూ ఉండేవి.

వంద సంవత్సరాల క్రిందట అస్సాం ఉత్తర సరిహద్దులను వదిలివేసిన భోలా పూర్వీకులొకరు ఈ ప్రాంతం వచ్చారు. ఇక్కడే స్థిరపడిపోయారు. ఆయన పేరు దోంగ్‌డా. ఆ పేరు మీదుగానే ఆ గ్రామాన్ని యీనాటికి పిలుస్తూ ఉంటారు. ఆ వంశీకులే యీనాటికీ ఆ గ్రామ నాయకులుగా ఉంటూ వచ్చారు.

దోంగ్‌డా గ్రామస్తులు అందరూ కష్టజీవులు. వారికి మొన్న మొన్నటి వరకు వ్యవసాయ మంటే ఏమిటో తెలియదు. గొఱ్ఱెల పెంపకమేవారి ప్రధాన వృత్తి. సంవత్సరానికి మూడుసార్లు వాళ్లు వండుగలు జరుపుకొంటూంటారు. ఆ ఉత్సవాలు మహదానందకరంగా జరుగుతుంటాయి. సాంప్రదాయబద్ధమైన వాద్యాలతో స్త్రీలు, పురుషులు, పిల్లలు, పెద్దలు చేతులు కలుపుకొని వలయాకారాలుగా తిరుగుతూ నృత్యం చేయడం ఆనవాయితి. నిర్మలమైన కంఠాలనెత్తి జీవనశక్తినంతా నాదంతో ప్రోది చేసి, హిమాలయ కంధరాలు మారుమ్రోగేలా గానంచేస్తూ ఉండేవారు. ప్రకృతి తనలోకి లయకాంక్షను ఆదుకోలేని ప్రకృతి యీ రూపంలో తనతమిని తీర్చుకొంటున్నదేమో అనిపిస్తుంది.

వంద కుటుంబాలకూ కలిపి నాలుగు, ఐదువేల గొఱ్ఱెలున్నాయి. రాత్రింబగళ్ళు చిట్టడవుల్లో పసరిక మైదానాల్లో, పర్వతాల పాదాల దగ్గర, నదీ ప్రవాహాల పరిసరాల్లో గొఱ్ఱెల మేపుకుంటూ, వెదురు బూరలతో పాడుకుంటూ హిమగిరులంతా స్వేచ్ఛంగా, నిర్మలంగా వారు జీవించేవారు.

భోలాకు నాలుగు వందల గొఱ్ఱెలు ఉన్నాయి. వాటిని మేపుకుంటూఅతనెప్పుడూ మైదానంలోనే ఉండేవాడు. ఎప్పుడోగాని ఇంటికి వచ్చేవాడు కాదు. అతని భార్యే భోలాకు ఆహారం పట్టుకెళుతూ ఉండేది. భోలాకు భార్యంటే ఎంతో ఇష్టం. ఆవిడ "ఛాంగ్‌లా" వంశానికి చెందినది. వందమంది కన్యల్లోనుండి "కింజాం"ను ఎన్నుకొన్నాడు భోలా. పెళ్ళయిన తరువాత ఇద్దరూ "చోపోలుంగ్యా"దర్శించి వచ్చారు.

రెండు సంవత్సరం తిరగకముందే, కింజాం కడుపు పండింది. అడవితామర మొగ్గలాంటి కొడుకునుభోలాకు అందించింది. భోలా ఆ నిద్దనుసుని ఎంతగా ముద్దుపెట్టాడంటే-అందాన్ని ఆ దుకోలేక పెద్దగా కేకలు వేశాడు. కింజాంను రెండు చేతులతోనూ ఎత్తుకొని, పసిపిల్లను ఎగరేసినట్లు ఎగరేశాడు. ప్రాణాలన్నీ కళ్ళల్లోకి తెచ్చుకుని కింజాం ఒడుపుగల్లో తనను తాను వెనుక్కునాడు. ఊరు ఊరంతా మంచు పడుతున్నా లెఖ్ఖచేయకుండా మైదానంలో పోసపడింది. రెండు రోజులపాటు పాటలతో, ఆటలతో దోంగ్‌డా లోయ ప్రతిధ్వనించిపోయింది. రెండవ రోజు సాయంత్రం భోలా కొడుకు నెత్తుకుని వచ్చాడు. ఓ క్షణం అంతటా నీరవలన శబ్దం కూడా శిలారూపం దాల్చినట్లనిపించింది,

సంధ్యారుణ కిరణాలు, శ్యామలాకాశాన్ని వెలిగించాయి. శిఖరాలను ముసిక మేఘాల నీడలు, అడవి పూల పరిమిళాలతో కలిసి, గాలిలో తేలిపోతున్నాయి. నీడలు పాముల్లా పొనలు కొడుతూ తూర్పుగా పారిపోతున్నాయి. లోయ లోయంతా బంగారు కాంతిలో మునిగిపోయింది.

భోలా బిడ్డను చేతితో పైకెత్తి "నాంగ్యాల్ మింగ్రాం" అని అరిచాడు. ఆ పేరే అతనికి భాయమయిపోయింది. కొంతకాలంపాటు భోలా గొఱ్ఱెలు కాయడానికి వెళ్ళలేదు. అస్తమానమూ "నాంగ్యాల్ మింగ్రాం"ను చూస్తూఉండేవాడు. వాడు గాఢంగా నిద్రపోతున్నా సరే, కింజాం వద్దువద్దని ఎత్తుకుంటున్నా సరే వినేవాడు కాడు. సింహం మందలమీదపడి బిడ్డని ముద్దులతో ఉక్కిరిబిక్కిరి చేసేవాడు. "మింగ్రాం గిలగిలలాడిపోతుంటే భోలా ఇంటికప్పెగిరిపోయేలాగా నవ్వేవాడు.

కింజాం అనేకసార్లు భర్తను మందలించింది. తోటివారి గొఱ్ఱెలు దుక్కల్లా గునగునలాడుతూఉంటే మన మీద యీసురోమంటున్నదని గునిసేది. "మింగ్రాం"కు మంచి మంచి దుస్తులు కావాలంటే, గొఱ్ఱెల మంద బాగా ఉండాలనీ. అస్తమానమూ. బిడ్డడికి ఎదురుగా ఉంటే-గొఱ్ఱెల కడుపు నిండదనీ గొణుగుతుండేది. భోలాకు ఇక విధిలేకపోయింది. ప్రాణాలను "నాంగ్యాల్" దగ్గరేఉంచి, శరీరాన్ని గొఱ్ఱెలవెంట మైదానాలకు చేరవేస్తుండేవాడు. ఎక్కడఉన్నా నాంగ్యాల్, కింజాం అతని కళ్ళల్లోనే మెదులుతూ ఉండేవారు. మంచు బెబ్బులిలాంటి కొడుకును దోంగ్‌డా వంశానికిచ్చినందుకుగాను కింజాంను అతనెంతో మెచ్చుకునేవాడు. అన్నం తీసుకొనివచ్చినప్పుడు కింజాంతో కబుర్లు ప్రారంభించేవాడు. ఎంతకూ ఆమెను కదలనిచ్చేవాడుకాదు. "నాంగ్యాల్"ను కూడా తీసుకురాకపోయావా" అని అనేవాడు. "నాకోసం ఏడుస్తున్నాడా?" అని గుచ్చి గుచ్చి అడిగేవాడు. "సింహంలాంటి కొడుకు నిచ్చావ్" అంటూ కింజాం వేపు కన్నార్పకుండా చూసేవాడు. ఆ చూపుల్లోని కృతజ్ఞతా భావానికి కింజాం తన్మయురాలయిపోయేది. తనలోకి తనే ముడుచుకునిపోయేది.

ఎండ మిటమిటలాడుతోంది. మంచుబొరలు కరిగి, రవన్నెల్లాంటి అవిరితెరలు మెల్లగా నుసులు తిరుగుతున్నాయి. గొఱ్ఱెలు నిశ్శబ్దంగా, మైదానమంతటా తిరిగి మేస్తున్నాయి. వాటికేసి ఒక్కసారిచూసి, బద్ధకంగా మెటికలు విరుచుకొన్నాడు భోలా. శరీరాన్ని విదిలించుకొని, నుదుటిమీద అరచేయి పెట్టుకుని, మినికాళ్ళమీద నిలబడి, దోపకేసి చూశాడు, జెర్రిగొడ్డులా మెలికలు తిరిగి, కొండమలుపులో మాయమైన దోవ వెంట ఎవ్వరూవస్తున్న జాడలేదు.. భోలాకు ఏమీ తోచలేదు, వేళతప్పకుండా వచ్చే కింజాం ఇంకా అన్నం తీసుకురాలేదు.

ప్రతిరోజూ ఆ వేళప్పుడు భోలా అన్నం తిరుగుడేవాడు, కింజాం అతనికి కబుర్లు చెపుతూ ఉండేది. మధ్య మధ్య, ఒక్కొక్కరొట్టెముక్కను గొర్రె మాంసంతో చేర్చి భార్యనోటికందించేవాడు భోలా. ఆమెవద్ద టూనే దాన్ని అందుకొనేది. కాస్సేపు గొఱ్ఱెలను అటూ ఇటూ అదిలించేది. సూదెగా అడవి పూలను కోసుకొని, తిరిగి తిరిగి దూసురుంటుంటే, వెళ్ళిపోయేది. కొండమలుపు తిరిగేదాకా భార్యనే చూస్తూ ఉండేవాడు భోలా. ఆమె కొండచాటుకు వెళ్ళగానే, గట్టిగా నిట్టూర్చేవాడు.

ఈ సంగతులన్నీ భోలాకు జ్ఞాపకం వచ్చాయి. తనూ, కింజాం మామూలుగా భోజనంచేసే చెట్టు దగ్గరికొచ్చాడు. శూన్యంగా ఆ నీడలనేసి చూశాడు. దుఃఖంతో చలించిపోతున్నట్లుగా నీడలుకూడా కదిలిపోతున్నాయి. దూరంగా తుపాకులు మ్రోగినప్పుడు వినిపించింది. అటువంటి చప్పుళ్ళు హిమవత్పర్వత ప్రాంతంలో ఇదేమొదటసారిగా వినడం.

భోలాకేమీ తోచలేదు. పిచ్చగా జుట్టు పీక్కున్నాడు. కోపంతో కంపించిపోయాడు. ఓ పెద్ద రాయిని బలవంతాన కుళ్ళగించి లోయలోకి దొర్లించాడు. మంచుపొరలను బద్ధలు చేసుకుంటూ ఆ రాయిదొర్లి మైదానం మధ్యలో ఆగిపోయింది. గొఱ్ఱెలన్నీ ఒక్కసారి వెనుదిరిగి, ఆ రాయికేసి చూశాయి. తిరిగి తలవంచుకొని మేతమేయసాగాయి.

సాయంత్రమయింది. భోలా తనకు తాను నిగ్రహించుకోలేకపోయాడు, గొఱ్ఱెలను మలుపుకొని ఇంటిదారిపట్టాడు, కనుచీకటి పడుతూఉంది. కొండమలుపు తిరిగాడు భోలా. ఎన్నడూ లేనిది, దోవలో నెత్తురు మరకలు కనిపించాయి. భోలాగుండె ఆగినంత పనయింది. గొఱ్ఱెలు బెంబేలెత్తి అరవసాగాయి. భోలా అటూ ఇటూ చూశాడు. ఓ రాతిక్రక్కగా కింజాం పడిపోయిఉంది, ఆమెకు కుడిగూడ మీద పెద్దగాయం, నోటివెంట నెత్తురు చారికలు, పండ్లు గిట్టకరుచుకొనున్నాయి. పిడికిలిబిగించిఉంది. అవిడ యీగలు జుమ్మని ముసురుతున్నాయి. అల్లంత దూరంలో అన్నపుగిన్నె బోసిగా పడిఉంది. భోలా భోరుమని ఏడ్చాడు. అతని రోదన ధ్వనులతో దోంగ్‌డా లోయ, లోయంతా శృతికలిపింది.

దోంగ్‌డా గ్రామం శత్రువుల వశమయింది. శత్రుసైనికులు, గ్రామస్తుల నందరినీ ఇళ్ళనుండి వెళ్ళగొట్టారు. ఆ ఇళ్ళను తాము ఆక్రమించుకొన్నారు. దోంగ్‌డా స్త్రీలను, పురుషులను తమకు చాకిరీ చేయవలసిందిగా ఆజ్ఞాపించారు. వారి ఆహారధాన్యాలను, గుడ్డలను గొఱ్ఱెలను స్వాధీనం చేసుకొన్నారు. తమ గ్రామంలో, తాము ఖైదు చేయబడ్డారు దోంగ్‌డా వాసులు.

అతి భారంగా రోజులు గడుస్తున్నాయి. గొఱ్ఱెలు క్రమక్రమంగా తరిగిపోతున్నాయి. శత్రుసైనికులు వాటిని పీక్కుతింటున్నారు. భోలాను పట్టుకొని ఎన్నో విషయాలు అడిగారు. తనకేమీ తెలియదన్నాడు భోలా. అతనికెన్ని ఆశలు చూపించినా లాభం లేకపోయింది.

శత్రువులు ఎవర్నీ నమ్మడంలేదు ముందు జాగ్రత్త కోసరమని వారొక పద్ధతిని ప్రవేశపెట్టారు. ఎవరు ఆహారపదార్థాలు దండుతారో వారే ముందు తినాలి, ఆ తరువాతగానీ శత్రుసైనికులు వాటిని ముట్టుకోరు.

ఈ పద్ధతిని భోలా చాలా అసహ్యించుకున్నాడు. కానీ, ఆలస్యానికి విలువలేదు. రెండు మూడు రోజులనుండీ భోలా తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. కమారమీగా వంద మందిదాకా ఉన్న శత్రుసైనికులను ఎలా నిర్మూలించడమన్నదే అతని సమస్య. వారిదగ్గర తుపాకులున్నాయి,ఫిరంగులున్నాయి. తాము కేవలం నిరాయుధులు. ఎదురు తిరిగిన "అగ్‌లామూ"ను ఊరిమధ్య నిలబెట్టి పేల్చివేశారు. ఇప్పుడేమిటి చెయ్యడం?

సైనికులకు పాలు సరఫరా చేసే బాధ్యత భోలాది. అతను గొఱ్ఱెలపాలన్నీ పిండి, రెండు పూటలా సైనికులకు ఇస్తూఉండాలి. ఇవ్వబోయేముందు ఆ పాలను తానుత్రాగాలి లేదా "నాంగ్యాల్" చేతన్నా తాగించాలి.

రోజూ లాగానే ఆ రోజునా, భోలా పాల కడవలు పట్టించుకొచ్చాడు. అతను మాత్రం మామూలుగాలేదు. కళ్ళు ఎర్రబడ్డాయి. నిటిజీరలు పదే పదే మోసులెత్తుతుంటే వాటిని చాటుగా తుడుచుకుంటున్నాడు. "నాంగ్యాల్ మింగ్రాం" నెత్తుకుని ముద్దులతో నింపేశాడు. కొడుకునుతనప్రక్కనే కూచోపెట్టుకొన్నాడు.

కాస్సేపటికల్లా, శత్రుసైనికుడొకడు పాలను తనిఖీ చేయడానికొచ్చాడు. వాణ్ణి చూస్తూనే కాంద్రించి ఉమ్మాడు భోలా. అసహ్యానంతా లోలోపలే అణుచుకొన్నాడు. వచ్చీరాని హిందీలో పాలు త్రాగమన్నాడు చప్పిడి ముఖం సైనికుడు. భోలా టలోటానిండా పాలుతీసి నాంగ్యాల్‌కిచ్చాడు. "చోమోలుంగ్మా" అంటూ పాలుతాగాడు నాంగ్యాల్.

పాలకడవలన్నీ తీసుకుని సైనికుడు వెళ్ళిపోయాడు. నాంగ్యాల్‌ను గుండెలకు అద్దుకుని భోలా చాటుకెళ్ళాడు. అతని గుండెలు అవిసిపోతున్నాయి, దుఃఖం పుక్కిలింత అవుతోంది. నాంగ్యాల్ కళ్లు క్రమక్రమంగా మూసుకుపోతున్నాయి, తెల్లని శరీరం నల్లబడిపోతోంది. నోటివెంట నురుగులు కక్కుతున్నాడు. తండ్రి మెడను, గట్టిగా, మరింత గట్టిగా, గాఢంగా ఆలింగనం చేసుకొని, గిజగిజలాడిపోయాడు నాంగ్యాల్. భోలా శిలా ప్రతిమలా నిలబడిపోయాడు. ఆ ప్రతిమ కళ్ళనుండి కన్నీరు వరదలా స్రవిస్తూఉంది.

నాంగ్యాల్ తన్నుకోవడం లేదిప్పుడు. అతని శరీరం చల్లబడిపోయింది. భోలా చాటునుండి శత్రువులున్న మకాంకేసి చూశాడు. కొంతమంది నేలకు పరిగెడిపోయారు. ఇంకొంతమంది, నురుగులుకక్కుతూ చుమ్మలు చుట్టుకుపోతున్నారు.

భోలా ముందుకు వచ్చాడు. గ్రామస్తులందరినీ రమ్మని కేకవేశాడు. వారి ఆయుధాలు, మందుసామగ్రి, ఆహారపదార్థాలు, దుస్తులు, తీసుకొమ్మన్నాడు. నిర్జీవంగా, గుట్టలగ్రింద పడిఉన్న శత్రువులకేసి చూశాడు. అసహ్యంతో నేలను ఒక్కతాపు తన్ని గిరుక్కున వెనక్కు తిరిగాడు భోలా. నాంగ్యాల్ మింగ్రాం శవం అతని మెడను చుట్టుకొనేఉంది. దోంగ్‌డా గ్రామస్తులు అందరూ అతన్ని అనుసరించారు.

"చోమోలుంగ్మా" అన్నాడు భోలా. గ్రామస్తులందరూ ఆనినాదాన్ని అందుకొన్నారు.

హిమాలయ లోయలు ఆ నినాదాన్నే ప్రతిధ్వనింపజేశాయి.



శిక్షణ పొందుతున్నారు.

సైనికులకు శిక్షణ

సైన్యానికి శిక్షణ వెన్నెముకవంటిది. దురాక్రమణ దారుని ప్రతిఘటించి, మన మాతృభూమిని పరిరక్షించే శక్తులేలుగా సైనికులకు తగు తర్ఫీదునిచ్చి, యుద్ధ సన్నద్ధం చేయడం ఈనాటి తో అవసరం.

దేశమంతటా సైనిక శిక్షణకేంద్రాలలో శిక్షణ కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి. సైనిక దళాలను విస్తృతపరచడంవల్ల, మన ఉత్తర సరిహద్దులకు ప్రమాదం ఏర్పడడంవల్ల మన సైనికులకూ, సైనికోద్యోగులకూ మరింత తీవ్రతరమైన శిక్షణ గరపవలసి వస్తోంది. అహరహమూ, ఉదయము నుంచి సాయంత్రం వరకూ యీ కేంద్రాలు కొత్తగా సైన్యంలోజేరిన వారికి అన్నిరంగాలలోనూగట్టితర్ఫీదు యిస్తూ, వారిలో క్రమశిక్షణనూ పట్టుదలనూ పెంపొందించి, ఉత్తమ సైనికులుగా తయారుచేస్తున్నాయి.

శిక్షణ కేంద్రాలలోనేగాక, బయట కూడా వారికి తర్ఫీదు యివ్వబడుతోంది. సైనిక చరిత్ర, సైనికదళ నిర్వహణ-యీ మొదలైన పాఠ్యాంశాలలో క్లాసురూములలోనే సైద్ధాంతిక శిక్షణయిస్తున్నారు. రణరంగనీతి, ఆయుధాలు ఉపయోగించడ పటాలు పరిశీలించడం, వ్యాయామ శిక్షణ. డ్రిల్లు-వీటిలో శిక్షణబయట గరపబడుతుంది శిక్షణ శిబిరాలూ. సైనికవిన్యాసాల ద్వారానూ రణరంగిఎత్తుగడలలో తర్ఫీదు యివ్వడం ద్వారానూ వారికి యుద్ధ రంగపు పరిస్థితులను పరిచయం చేసి, యుద్ధ సన్నద్ధంచేస్తున్నారు. పర్వతాలలోసైనా ఎట్టి శీతోష్ణస్థితిలోనైనా యుద్ధము చేయగలిగేందుకు కూడా వారికి తర్ఫీదు ఇవ్వబడుతోంది.

అన్ని శిక్షణ కేంద్రాలలోనూ యిప్పుడు నిర్వహించబడుతున్న వివిధ శిక్షణ కార్యక్రమాల ప్రధాన లక్ష్యం సైనిక దళంలో కొత్తగా జేరినవారికి పూర్తి శిక్షణను త్వరితంగా గరిపి వారిని ఉత్తమ సైనికులుగా తయారు చేయడమే. శిక్షణప్రమాణాలు ఉన్నత స్థాయిలో ఉండేట్లు చూసేందుకు సర్వవిధాల కృషి జరుగుతోంది. శిక్షణ కార్యక్రమాన్ని త్వరితంగా పూర్తి చేసేందుకుగాను శిక్షణ ప్రమాణాల స్థాయిని తగ్గించటంలేదు. శిక్షణకాలం ఆరు నెలలు. సైనిక దళంలో ఆపేక్షగా జేరిన వారికి జెహోడూన్‌లోని భారత సైనిక పరిషత్తులోగానీ, లేదా మద్రాసు, పూనాలోని ఆఫీసర్ల శిక్షణ కేంద్రాలలోగానీ శిక్షణయిస్తున్నారు. దేశంలోని వివిధ సైనికదళ కేంద్రాలలో సైనికులకు తర్ఫీదు యిస్తున్నారు.

బల్గేరియా వ్యవసాయ క్షేత్రాల యాంత్రికీకరణ

సోఫియా, మే 24

బల్గేరియాలోని సహకార క్షేత్రాలలోనూ, ప్రభుత్వ క్షేత్రాలలోనూ యాంత్రికీకరణ అధికతర స్థాయిలో ప్రవేశపెట్టబడుతూంది. కర్షకునిపని తేలికవుతూంది. పదేళ్ళక్రితం 8 లేక 10 రకాల పొలం పనులుమాత్రమే యంత్రాల సహాయంతో జరిగేవి. అలాంటిదినాడు 120-130 రకాల పొలంపనులు యాంత్రికం చేయబడ్డాయి. 1980 సంవత్సరాంతానికి యాంత్రికీకృతమైన పొలంపని మూడు రెట్లు పెరుగుతుంది.

వ్యవసాయ క్షేత్రాలలో కష్టమైన పనులన్నీ యాంత్రికం చేయబడుతున్నాయి. గడచినపండ్రాది దేశమంతటా 325,700 హెక్టర్ల భూమిని సాగుచేయడంలో 370 డజాలూ, 1200 బృందాలు క్లిష్టమైన యంత్రాలచేపని చేయుచాయి. ఈ సంవత్సరం యంత్రసహాయంతో 500,000 హెక్టర్ల భూమి సాగుచేయబడుతుంది. ముఖ్యముగా మొక్కజొన్నపంట పండించడములో పూర్తి యాంత్రికీకరణ ప్రవేశపెట్టడానికి ప్రయత్నం జరుగుతూంది.

పొగాకు, కాయగూరల సాగులోనూ, పశుపోషణలోనూ యంత్రాలు ఎక్కువగా ప్రవేశపెడుతున్నారు. ఈ ఏడాది 10,000 హెక్టర్ల భూమిలో పొగాకు, 15 వేల హెక్టర్లలో కాయగూరలు యంత్రాల సహాయంతో పండించబడుతాయి. ఇందుకై యంత్రాలు నడిపేవారు తర్ఫీదు పొందుతున్నారు. వారికన్ని విధాల ప్రోత్సాహమివ్వబడుతూంది.

సెంట్రల్ రైల్వే
నోటీసు

సికింద్రాబాద్ అన్‌కనెక్టెడ్ గుడ్స్ ఆఫీసు నోటీసు బోర్డు పైన ప్రకటించిన జాబితా ప్రకారం సికింద్రాబాద్ గుడ్స్ ఆఫీసులో ఎవరికి పర్తించనివి, హక్కులేని గుడ్స్‌ను భారతాధ్యక్షుని తరపున ఇండియన్ రైల్వేల చట్టం 55 మరియు 56 సెక్షన్ ప్రకారం 16-6-68 ఆదివారం ఉ॥ 10-0 గం॥ బహిరంగ వేలంలో అమ్మబడును. వేలంకు గల వస్తువులు సరైన పరిమాణము, మేలురకమని నిరూపించుటకు రైల్వేవారు బాధ్యత వహించరు. వేలంకు గల ఏ వస్తువులైన వేలం నుండి నిలిపివేయుటకు కూడా హక్కు కలిగి యున్నారు. వేలంకు గల వస్తువులను 15-6-68 శనివారం ఉ॥ 11-0 నుండి 1-0 గం॥ సా॥ 2-0 నుండి 5-0 గం॥ మధ్యన తనిఖీ చేసుకోవచ్చును.



హైద్రాబాద్-ఎ

సోమవారం మే 27

405.4 మీ (740 కిలో సైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తి రంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రస్తుతాంశం, 7-20 లలితా పంచనదన్, 8-00 అం-వా, 8-15 దేశభక్తి పాటలు, : ఎమ్.చిత్తరంజన్, 8-30 బాపూరావ్ : ఖయాల్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కిలే).

1-00 బాపూరావ్ : ఖయాల్, 1-30 లలిత్‌సంగీతం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, కార్యక్రమ వివరణ, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 హిందీలో కదంబ కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 ఖ్వామీగీత్, 7-30 హైద్రాబాద్ బి వలె, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 9-45 ధ్వని మాగజైన్ కార్యక్రమం (మద్రాసు నుండి కిలే, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

89.42 మీ (3355 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీ 6120 కిలో సైకిళ్లు)

8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసైకిళ్లు)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, లలితా పంచనదన్, 2-30 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసైకిళ్లు)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 వి. అంకయ్య, కె. అనంతరామరావు : వయొలిన్, వి.ఎస్.లక్ష్మీనారాయణన్ : మృదంగం, 8-30 ఢిల్లీ నుండి కిలే, 8-40 వి. అంకయ్య, 8-55 హైద్రాబాదు ఎ వలె, 9-15 ఢిల్లీ నుండి కిలే, 9-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, జనగనమణ. ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (హైద్రాబాద్ నుండి కిలే) 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 నేటి విశేషం, 7-20 చతురంగము, కదంబ కార్యక్రమం, 7-30 డి. పార్వతి, 8-00 అం-వా, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 హైద్రాబాద్ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 డి. పార్వతి, 1-30 భారతదేశం : సైనాభూతం మూలకం, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరి (హైద్రాబాదు నుండి కిలే, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఢిల్లీ నుండి కిలే, 9-30 ఆంధ్రదేశపు జానపద గేయాలు, 9-45 ధ్వని, మాగజైన్ కార్యక్రమము, (మద్రాస్ నుండి కిలే), 10-35 వాతావరణ సూచన, జనగణమన. ప్రసార సమాప్తి.

గోవా ప్రజామధ్యంలో (శ్రీ) నెహ్రూ

మార్మగోవా, వాస్కోడాగామా, బిచోలిం నగరాలలో ఆనందాతిరేకంతో స్వాగతం

పాంజిం, మే 25

భారత దేశము ఇప్పుడు పైప్రయాణావరణంలో ఉన్నదనీ తొలి మజిలీగా స్వాతంత్ర్యసాధన పూర్తి అయిందనీ మలి మజిలీ సాంఘికార్థిక కాభ్యున్నతి సాధనమనీ ప్రధాని శ్రీ నెహ్రూ నేడన్నారు.

బిచోలిం అనుచోట 20 వేల మంది హాజరైన బహిరంగ సభలో యీ సాయంత్రం ప్రసంగిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ భావిభారత పౌరులైన బాలల విద్యా బోధనపట్ల అధికతర శ్రద్ధ యిందువల్ల అవసరమన్నారు. శ్రీ నెహ్రూ హిందీలో ప్రసంగించారు. లక్షతత్వాల్ని ఆయననిరసించిగోవాలో కొన్ని దేవాలయాల్లో హరిజనులకు ప్రవేశమివ్వకపోవడాన్ని ఖండించారు. దళిత ప్రబోధరణకు పాటుపడడము భారతీయుని కర్తవ్యమని ఆయన ఉద్బోధించారు.

బిచోలిలో సమావేశస్థలికి రాగానే ప్రధాని నెహ్రూకు 40 పుష్పమాలలు వేయబడ్డాయి. వాటితోపాటు వేదిక ఎక్కబోయే ఇంతలో సమీపాన ఉన్న పిల్లల్ని చూసి వెనుకకు వెళ్ళి ప్రధాని నెహ్రూ తనకూ పిల్లలకూ మధ్యనున్న కంచెను విప్పించుకొని తన పూలహారాలు పిల్లలకు పంచిపెడుతూ పది నిమిషాలు గడిపారు.

సువ్యూకాలో కూడా నేడు మహిళా సంక్షేమ వ్యవహారాల జాతీయ మండలి వారేర్పరచిన పరిశమల ప్రదర్శనను దర్శించి నప్పుడు ఆయన రడుగ ఏర్పాట్లను కూడా లెక్కచేయక ప్రజల్లోకి వెళ్ళి వారితో కలిసి మెలిసి తన పూలహారాల్ని వారికి పంచిఇచ్చి వచ్చారు.

ప్రధాని శ్రీ నెహ్రూ నేటి ఉదయం తన తొలి కార్యక్రమంగా ఒక బాలల సమావేశంలో పాల్గొన్నారు. శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధి, లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ శివరంకర్‌ల సమక్షంలో 200 మంది బాలలు విన్యాసాలు జరిపి కొంకణి, మరాఠీ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో గీతాలు పాడారు. ఈ రోజుల్లో చాలా మంది పెద్దవాళ్లు కీచులాడుకుంటున్నారనీ పిల్లలు మాత్రం అలా చేయరాదనీ శ్రీ నెహ్రూ వారికి హితవు గరిపారు.

ఈ సమావేశం నుండి ప్రధాని శ్రీ నెహ్రూ పెలికాన్‌పుటరులో మార్మగోవా, వాస్కోడా గామా లకు వెళ్ళారు. వాస్కోడా గామాలో ఒక సభలో మార్మగోవా హార్బరు కార్మికులు మొన్న ప్రారంభించిన సమ్మెను ప్రధాని శ్రీ నెహ్రూ నిరసించారు.

వాస్కోడాగామా నగరములో ప్రధాని శ్రీ నెహ్రూకు ఘనస్వాగతమియబడింది. మహిళలు నూత్నాంబరాలు ధరించి కేక వేసి దీపాలు వెలిగించి తెచ్చి శ్రీ నెహ్రూకు హారతి పట్టి నుదుట తిలకందిద్దారు. బహిరంగ సభ ఏర్పాటైన క్రికెట్ గ్రౌండు ద్వార వద్ద రైతులు గోవా జానపద నృత్యాలతో స్వాగతమిచ్చారు. వాస్కోడాగామా మున్సిపాల్టీ వారు పౌరసన్మానం జరిపారు.

కేంద్రమంత్రులు-రాష్ట్రాల ముఖ్య మంత్రులు నగరానికి రాక

హైద్రాబాదు, మే 25

కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇరిగేషను శాఖ ఉపమంత్రి శ్రీ అలగేశన్ మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ కేరళ ముఖ్యమంత్రి శ్రీ శంకరు తదితరులు ఈనెలాఖరులో ఇక్కడికి రానున్నారు.

ముఖ్యమంత్రి కూతురు వివాహం సందర్భంలో శ్రీ కామరాజ్ నాడార్ మే 26 న వచ్చి, 29 వ తేదీ మద్రాసుకు వెళ్తారు.

బేగంబజార్‌లో హోం నర్సింగ్ శిక్షణ తరగతులు

హైద్రాబాదు, మే 25

బేగంబజారులోని శిక్షణ సంక్షేమ కేంద్రంలో జూన్ ఒకటవ తేదీ సాయంత్రము 6 గంటలనుండి హోంనర్సింగ్ తరగతులు ప్రారంభించబడతాయి.

శిక్షణ అత్యవసర పరిస్థితిరీత్యా ఉచితముగా ఇవ్వబడుతుంది.

ఇస్మాయిల్ ఖాన్ పేట యూత్ క్లబ్ వార్షికోత్సవం

సంగారెడ్డి, మే 25

ఇస్మాయిల్ ఖాన్ పేట యూత్ క్లబ్ వార్షికోత్సవం యీ 3వ 18న ఉస్మానియా మెడికల్ కాలేజీలోని సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్ ప్రొఫెసర్ డా, వి. ప్రభోదరావు అధ్యక్షతన జరిగింది. మెదకు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. జాగారెడ్డి ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యూత్ క్లబ్ అధ్యక్షులు శ్రీ బి. నారాయణరెడ్డి ముఖ్యఅతిథులకు అహూతులకు స్వాగతంతెప్పారు. క్లబ్ కార్యదర్శి శ్రీ బి. బాలయ్య వార్షిక నివేదికను సమర్పించారు.

పంటచేరు సమితి అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డి, పటాన్‌చేరు బి-డి-ఓ-ప్రభృతులు ఉత్సవసభలో ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా ఉత్సవంలో పాల్గొన్న జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. జాగారెడ్డి తమ ప్రసంగములో క్లబ్‌కు యితోధిక సహాయ మందజేయగలమన్నారు. ఉత్సవసభాధ్యక్షులు డా॥ ప్రభోదరావు ఉపన్యాసిస్తూ యూత్ క్లబ్‌లో మహిళలకు చూడ సభ్యత్వమిచ్చివారిని ప్రోత్సహించవలసిందని క్లబ్ నిర్వాహకులకు సూచించారు. వార్షికోత్సవ సందర్భములో క్లబ్ సభ్యులకు శ్రీ జాగారెడ్డి బహుమతి ప్రదానం చేశారు.

సభానంతరం సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి. జానపద గీతాలాపనతో ఉత్సవకార్యక్రమం ముగిసి ది.

పోరుగు రాష్ట్రంలో గోవా విలీనం జరుగదు

విలేఖరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

పాంజిం, మే 25

గోవా ప్రత్యేకమైన వ్యవస్థగానే కొనసాగగలదనీ, ఏ పొరుగు రాష్ట్రంలోనూ సంలీనం చేయబడదనీ ప్రధాని నెహ్రూ చెప్పడిచారు.

ఇక్కడొక పత్రికా విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ "ఇది నిశ్చయమూ నిశ్చితమూ" అని ప్రధాని ప్రకటించారు. గోవా చర్చలు సమాప్తి చేసుకొని ఆయన బొంబాయికి బయలుదేరి వెళ్ళారు.

"భవిష్యత్తులో ఏమి జరుగుతుందో నాకు తెలియదు" అని అన్నారాయన.

మరో వ్యక్తిత్వంగల వ్యవస్థలో తమని విలీనం చేస్తారేమోనన్న భయం గోవాలోని కొంత మందికి ఉందనీ, అయితే వారు అధిక సంఖ్యలో ఉన్నారా, అల్ప సంఖ్యలో ఉన్నారా అన్న విషయం అప్రస్తుతమనీ ప్రధాని నెహ్రూ అన్నారు.

తన వ్యక్తిత్వాన్ని పరిరక్షించుకోవడానికి గోవాకు అవకాశం ఇవ్వాలనీ ఆయన అన్నారు.

గోవాకు ఒక విశిష్టమైన వ్యక్తిత్వం ఉన్నట్లు తాను వ్యక్తిగతంగా విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

భారత దేశంలోని మిగతా భాగానికి ఇది వేరుగా ఉన్నట్లు దాని అర్థం కాదు. ఇది భారత దేశంలో అంతర్భాగమేనని ఆయన అన్నారు. ఈ దేశములోని ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన లక్షణాలు ఉన్నాయి. ఉదాహరణకు, కాశ్మీర్ లేదా బీహార్‌కు ప్రత్యేకమైన వ్యక్తిత్వముందన్నారు ప్రధాని.

ప్రతి ప్రాంతం మిగతా ప్రాంతానికి వేరుగా ఉంది అది సబబుగానూ, సక్రమంగానూ ఉంది. ఇంగ్లాండులో సైతం వివిధ ప్రాంతాలకు వేర్వేరు వ్యక్తిత్వాలు ఉన్నాయని నెహ్రూ అన్నారు.

తానెక్కడికి వెళ్ళినా సరే విశిష్టమైన అలవాటుంటే తనకెంతో ఇష్టమని అన్నారు.

